1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
ఆదివారం | ఫిబ్రవరి 16, 2025 | www.navatelangana.com

సాందీప్ హైస్కూల్‌లో స్వపరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-క్లాక్‌టవర్



నల్లగొండ పట్టణంలో సాందీప్ హైస్కూల్‌లో శనివారం స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులే ఉపా ధ్యాయులుగా కొత్తగా తమ ఒక్కరోజు ఉపాధ్యాయ పాత్రను ఎంతో సంతోషంతో నిర్వహించారు. పి.దీప, ఆర్‌జేడీగా పి.లావణ్య, కలెక్టర్‌గా బి.రితిక, డీఈఓగా టి.జయప్రసన్న, ఎంఈఓగా టి.వర్షిని, కరెస్పాండెంట్‌గా రుత్విక్‌రెడ్డి, హైస్కూల్ ప్రిన్సిపాల్‌గా ఎండి ఆమన్ అలీ, ప్రేమం, ప్రిన్సిపాల్‌గా కృష్ణచైతన్య ఒక్కరోజు బాధ్యతలను చక్కగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాందీప్ పాఠశాల వ్యవస్థాపకులు శ్రీగానూతుల సత్యనారాయణరెడ్డి మాట్లాడారు. ఉపాధ్యాయ వృత్తి చాలా గొప్ప వృత్తి అన్నారు. సమాజాన్ని తయారుచేసే గొప్ప శక్తి ఉపాధ్యాయుడికే ఉందన్నారు.

సహకార సంఘాల పదవీకాలం పొడగింపు

నవతెలంగాణ-చిట్యాల



తెలంగాణ రాష్ట్రంలోని వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘాల పాలకవర్గాల పదవీకాలాన్ని పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం జీవో 74 ను జారీ చేసింది. దాంతో రాష్ట్ర ప్రభుత్వం పీఏసీఎస్ పాలకవర్గాన్ని ఆరు నెలలు పొడిగించిన సందర్భంగా వెలిమినేడు పీఏసీఎస్ ఛైర్మెన్ ఏనుగు రఘుమారెడ్డి శనివారం హర్షం వ్యక్తం చేశారు. నల్గొండ డీసీసీబీ సహకారంతో సహకార సంఘాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని,ప్రభుత్వ సంక్షేమ పథకాలను క్షేత్ర స్థాయిలో రైతులకు అదేవిధంగా కృషి చేస్తామని, సంఘం సభ్యుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.

త్రిపురారంలో బస్టాండ్ నిర్మాణం ఎప్పుడో ?

నవతెలంగాణ-త్రిపురారం



త్రిపురారం మండల కేంద్రంలో బస్టాండ్ లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. బస్సులు నిలిపేందుకు నిర్ణీత స్థలం లేక డ్రైవర్లు తమ ఇష్టం వచ్చిన చోట రోడ్డు పైనే నిలుపుతుండడం వల్ల ప్రయాణికులు ఉరుకులు, పరుగులు పెట్టాల్సి వస్తోంది. కనీసం బస్‌షెల్టర్ కూడా లేక ప్రయాణికులు రోడ్డు పక్కనే ఉన్న దుకాణాల ముందు నిలబడుతున్నారు. దీనితో దుకాణదారులు కూడా కొద్దిగా ఇబ్బందిగా ఉంటుంది. ముఖ్యంగా వృద్ధులు, స్త్రీలు, చిన్న పిల్లలు బస్సు కోసం వేచి చూసే క్రమంలో నిలబడలేక ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు పక్కన దుకాణాల ముందు లగేజీతో నిలబడాల్సి రావడం, అడ్డుగా ఉన్నారంటూ వారు ఈసడించుకోవడం ఇబ్బందిగా మారిందని ప్రయాణికులు వాపోతున్నారు. గతంలో బస్టాండు ఉన్నప్పటికీ కోదాడ జడ్చర్ల జాతీయ రహదారి విస్తరణలో భాగంగ అడ్డు రావడంతో తొలగించిన బస్టాండును మళ్ళీ నిర్మాణం చేయడం మర్చి పోయారు. స్థలం కొరత కారణంగా బస్ స్టేషన్ నిర్మాణానికి నోచుకోలేదా లేక మర్చిపోయారా అని ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కొన్నేళ్ళ క్రితం నుండి ఉన్న బస్‌షెల్టర్ ఇప్పుడు లేకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలి అని కోరుతున్నారు. ప్రయాణికులు మలమూత్ర విసర్జనకు ఎక్కడికి పోవాలో అర్థం కాని పరిస్థితి నెలకొనడం తో గత సర్పంచ్ తాజామాజీ సర్పంచ్ అనుముల శ్రీనివాస్ రెడ్డి చొరవతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద కంటైనర్ బాత్రూం ఏర్పాటు చేయడంతో కొంత ఇబ్బంది తప్పినట్లు అయింది. నిత్యం ఎక్కువ ట్రాఫిక్ ఉండడం తో అక్కడే రోడ్డు దాటి వచ్చి బస్టాండు లేకపోవడం కూడా ప్రమాదాలు పొంచి ఉన్నాయి. మండలకేంద్రం కూడలిలో కోదాడ జడ్చర్ల ప్రధాన రహదారిపై రోడ్డు పక్కనే ఆర్టీసీ బస్సు లు ఆవుతుండటం ట్రాఫిక్కు అంతరాయం ఏర్పడు తుంది. ప్రధాన రహదారిపై రద్దీకి తోడు బస్సులు నిలుస్తుండటం, వచ్చిపోయే వాహన చోదకులకు మరియు నిత్యం పాఠశాల వెళ్లే విద్యార్థులకు. పాఠశాలల బసులు తిరగడం చాలా రద్దిగాంటుంది.

త్రిపురారం మండల కేంద్రం పరిధిలో రద్దీ లేని చోట బస్టాండు ఏర్పాటు చేసిన సదరు రోడ్డు గుత్తేదారులు ఇప్పుడు ఆ బస్టాండులో ఎవరికి ఉపయోగపడుతున్నాయి. వారికే తెలియాలి అని ప్రజలు అనుకుంటున్నారు. దుకాణాలను జరిపి వారి వ్యాపారాలకు ఇబ్బంది లేకుండా చూడాలని గతంలో ప్రజాప్రతినిధులు భావించారు. దుకాణదారులకు బస్టాండ్ ఆవలివైపు మరింత సౌకర్యవతంగా ఉండేలా భావించారు. అయినా, అది నేటికీ కార్యరూపం దాల్చడం భీ లేదు. ఇప్పటికైనా అన్ని సౌకర్యాలతో మండల కేంద్రం లో బస్టాండు నిర్మాణం చేయాలని ప్రయాణికులు వేడుకుంటున్నారు.



వెంటనే బస్టాండు నిర్మాణం చేపట్టాలి:
సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దైద శ్రీను

బస్టాండు లేకపోవడంతో ప్రయాణికులు. గంటల తరబడి వేచి చూడాలి అంటే వృద్ధులకు పిల్లలకు రోడ్డుపై నిలబడిఉంటే వచ్చి పోయే వాహనాలతో నిరంతరం కష్టంగా మారింది. బస్టాండ్ నిర్మాణం చేయాల్సిన చోట రోడ్డు కాంట్రాక్టర్ నిర్మాణం చేయకుండా నిరుపయోగంగా ఉన్న చోట బస్‌షెల్టర్ నిర్మాణం చేయడం చాలా విడ్డూరంగా ఉంది.

ఎస్ఎఫ్ఐ నల్లగొండ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులుగా సైఫ్, కిరణ్ ఎన్నిక

నవతెలంగాణ-క్లాక్‌టవర్





.భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) నల్లగొండ డివిజన్ మహాసభ సుందరయ్య భవనంలో శుక్రవారం నిర్వహించారు.మహాసభల్లో నూతనంగానల్లగొండ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు ఎంఏ సైఫ్, మారుపాక కిరణ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ 19 మందితో ఎన్నిక జరిగింది. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు సైఫ్, కిరణ్ మాట్లాడుతూ నల్లగొండ పట్టణంలో మరియు డివిజన్ వ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న విద్యారంగ సమస్యలపై అధ్యయనం చేసి డివిజన్ పరిధిలోని పేద, మధ్యతరగతి విద్యార్థుల చదువులు ముందు పోవాలంటే విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామని తెలిపారు.నల్లగొండ జిల్లాలో ఉన్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని, ప్రభుత్వ విద్యాసంస్థలో విద్యార్థులకు కావాల్సిన కనీస మౌలిక సదుపాయాలు మెరుగుపరచాలని కోరారు. ప్రస్తుతం మొత్తం పరీక్షల సమయం విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా విద్యాశాఖ అధికారులు ఆ విధంగా ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షలు ఎలాంటి అవకతకులకు విద్యార్థులను ఇబ్బందికి గురిచేసి విద్యాసంస్థల యాజమాన్యాలపై ఉద్యమిస్తామన్నారు. జిల్లాలో ఉన్న కొన్ని ప్రైవేటు కళాశాలలో విద్యార్థులు ఫీజులు కట్టాలని, ఫీజులు కడతేనే హాల్ టికెట్లు ఇస్తామని ఇబ్బందులకు గురి చేస్తే ఎస్ఎఫ్ఐ నల్గొండ డివిజన్ కమిటీ తరపున ప్రత్యక్షమైన ఆందోళన చేస్తామని హెచ్చరించారు. నల్గొండ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులుగా మా పై నమ్మకంతో ఎన్నుకున్న మహాసభ ప్రతినిధులకు జిల్లా రాష్ట్ర నాయకత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. నల్లగొండ జిల్లా వ్యాప్తంగా విద్య రంగా అభివృద్ధి కోసం సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని, పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు,ఫీజురీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని కోరారు.

సేవలాల్ ఆశయాలు ఆచరణీయం

నవతెలంగాణ-మిర్యాలగూడ



గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ ఆశయాలు ఆచరణీయమని మిర్యాలగూడ శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేలు అన్నారు. సంత్ సేవాలాల్ 286వ జయంతి సందర్భంగా శనివారం మిర్యాలగూడ పట్టణంలోని ఎంపిడిఓ కార్యాలయం నుండి బంజారా భవన్ వరకు బంజారా వేషధారణ నృత్యాలు ఆటపాటలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం బంజారా భవన్‌లో మహాబోగ్ బండరో కార్యక్రమం నిర్వహించిన అనంతరం మాట్లాడారు. బంజారా ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, పశు పక్ష్యాదులు బాగుండాలని సేవలాల్ మహారాజ్ కోరుకున్నారని చెప్పారు. బంజారాల ఒకే దగ్గర వుండాలని,సమస్యలను ఐక్యంగా ఉండి పరిష్కరించుకోవాలని సేవలాల్ సూచించారని తెలిపారు. మొదట జయంతి ఉత్సవాలను మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు. కార్యక్రమంలో తహసీల్దార్లు హరిబాబు, జవహర్, డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్, స్కైలాబ్ నాయక్,మాజీ ఎంపీపీ నందిని రవితేజ, హతిరాం నాయక్, చిట్టిబాబు, నాగునాయక్, సిద్దు నాయక్, రవి నాయక్, మాన్య నాయక్, లింగా నాయక్, ఎంఇఓలు రవి నాయక్, బాలాజీ నాయక్, లక్ష్మణ్ ,బాలు, బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్,శ్రీహరి,జవహర్,రవి నాయక్, తిరుపతి, భాష్య, భీమ్ల, భాబుసింగ్, చందు, సేవా, మంగ్య నాయక్, అశోక్, గణేష్, మోహన్, అరుణ, సైదులు, కృష్ణకాంత్, నాయకులు మాజీ కౌన్సిలర్ రవి నాయక్,రమేష్ నాయక్ పాల్గొన్నారు.

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జప్తి వీరప్ప గూడెం మిర్యాలగూడ మండలం నందు సంత్ సేవాలాల్ గారి జయంతిని వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి పి శిరీష మాట్లాడుతూ అహింసా పద్ధతులు గిరిజన ఆచార సాంప్రదాయాలు వారి యొక్క జీవన విధానాన్ని ఉన్నత స్థితిలో ఉంచి, ఆనాడు ఉన్నటువంటి పరిస్థితులకు అనుగుణంగా గిరిజనులను అభివృద్ధి చేయడానికి పోరాటం చేసినటువంటి వ్యక్తి సేవాలాల్ మహారాజని వారి యొక్క ఆశయాలను సాధించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గుడిపాటి కోటయ్య, పి జగదీశ్వర్ రెడ్డి, వి మాధవి, టి శ్రీనివాసరెడ్డి, ఎస్ చంద్రకళ, డీ జల్ రామ్, డి రవి, రేణుక విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం, ఎస్సీ, ఎస్టీ సెల్ ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ 284వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యువజన సర్వీసుల శాఖ యూత్ ఆఫీసర్ రామావత్ సైదానాయక్ ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంత్ సేవాలాల్ సామాజిక పరివర్తన ఉద్యమకారుల పరంపరలో ఒకరిగా అభివర్ణించారు. సామాజిక పరివర్తన సమ్మిళిత సమాజం కొరకు 22 సూత్రాలను అందించి మొత్తం సమాజం కొరకు శక్తివంచన లేని స్ఫూర్తి దాతలుగా నిలిచే మార్గాన్ని అందించారన్నారు. ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా జ్ఞానవంతులై మానవీయ సమాజం కొరకు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా ముగ్గులు, సంప్రదాయ పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య అల్వాలరవి, ఎస్సీ ఎస్టీ సెల్ డైరెక్టర్ డా మద్దిలేటి, డా మారం వెంకటరమణారెడ్డి, డా మిర్యాల రమేష్, డాసురేష్‌రెడ్డి, రమేష్‌నాయక్, నర్సింహ, అనిత, షరీఫ్ పండరయ్య తదితర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శేపూరి రవీందర్‌ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మాజీ జెడ్పీటీసీ శేపూరి రవీందర్ ఇటీవల అనారోగ్యం బారిన పడి ఆస్పత్రిలో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా విషయం తెలిసిందే. నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య శనివారం ఆయన నివాసానికి వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండల పరిధిలోని ఆరెగూడెం గ్రామానికి చెందిన సిందే అంజయ్య కుమార్తె వివాహానికి హాజరై నూతన దంపతులను ఆయన ఆశీర్వదించారు.

డివైన్ మెర్సీ ఉన్నత పాఠశాలలో గ్రాడ్యుయేషన్ సెరిమొనీ డే

నవతెలంగాణ-పెద్దవూర



మండలంలోని చలకుర్తి ఎక్స్ రోడ్డు వద్ద వున్న డివైన్ మెర్సీ పాఠశాలలో శనివారం గ్రాడ్యుయేషన్ సెరిమొనీ డే వేడుకలు ప్రిన్సిపల్ ఫాదర్ అంటోనియర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రెవరెండ్ ఫాదర్ హేర్మన్స్ రాజ్, ప్రొవిన్షియల్ సుపీరియర్ ఆఫ్ మేరీ క్వీన్ ఆఫ్ ఆపోస్తల్ ప్రావిన్స్, మండల విద్యాధికారి తరిరాము, నాగార్జునసాగర్ సీఐ బీసన్న ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులు కిండర్ గార్డెన్ సర్టిఫికెట్‌లు ఆందించి మాట్లాడారు. ఇంత చిన్న పిల్లలకి గ్రాడ్యేషన్ డే అనేది మేము ఎప్పుడూ చూడలేదన్నారు. డిగ్రీలు చదువుతేనే గ్రాడ్యేషన్ పట్టా ఇచ్చేవాళ్ళు. కానీ డివైన్ మెర్సీ పాఠశాల విద్యార్థులకు కిండర్ గార్డెన్ సర్టిఫికెట్‌లు ఇచ్చి గ్రాడ్యేషన్‌డేని ఏర్పాటు చేసి వాళ్ళని ప్రోత్సహిస్తున్న పాఠశాల యాజమాన్యానికి అభినందనలు తెలియజేశారు. అనంతరం చిన్నారుల నృత్యప్రదర్శన తల్లిదండ్రులను విశేషంగా ఆకట్టుకుంది. అనంతరం ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థిని,విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఫాదర్ బాపిస్టు జేసుదాస్, ఫాదర్ ఆరోగ్య దాస్, ఫాదర్ ఎస్ బ్రిట్టో,ఫాదర్ ఆంటోనీయా,ఫాదర్ ఎస్ ఆగస్టిన్, ప్రేమ్ ఫాదర్,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మల్లారెడ్డి మృతికి నివాళి

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డుకు చెందిన పన్నాల మల్లారెడ్డి అనారోగ్యంతో మరణించారు.కాగా ఆయన మృతదేహాన్ని ఎమ్మెల్యే వేముల వీరేశం సందర్శించి పూలమాలలేసి నివాళులర్పించారు.కుటుంబసభ్యులను ఓదార్చారు.

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని కలిసిన గుండాల నరేశ్

నవతెలంగాన-చిట్యాల

నల్లగొండ పట్టణంలో నల్లగొండ వరంగల్ ఖమ్మం ఉపాధ్యాయ శాసనమండలి బీజేపీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న పులి సర్వోత్తమ్‌రెడ్డి గెలుపు కోసం నలగొండ పట్టణంలో స్టేయిన్‌హోటల్లఓ ఏర్పాటు చేసిన టీచర్ల ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం కిషన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా ఆ పార్టీ చిట్యాల మున్సిపల్ అధ్యక్షులు గుండాల నరేష్ కలిశారు.బీజేపీ పట్టణ అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మంత్రి నరేష్‌ను శాలువాతో సత్కరించి అభినందించారు.

పోలింగ్ కేంద్రాల జాబితా పబ్లికేషన్

నవతెలంగాణ-మర్రిగూడ

మండలంలోని 10 ఎంపీటీసీ, 1జడ్పీటీసీ స్థానాలకు త్వరలో నిర్వహించబోయే ఎన్నికలకు సంబంధించిన ఫైనల్ పోలింగ్ స్టేషన్ల జాబితాను శనివారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పబ్లికేషన్ చేయడమైనది. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ సయ్యద్ యాకూబ్, వస్పరి శంకర్ పాల్గొన్నారు.

పెరిగిన వేతనం బకాయిలు చెల్లించాలి

- ఎమ్మెల్యేకు మున్సిపల్ కార్మికుల వినతి

నవతెలంగాణ-మిర్యాలగూడ



పెరిగిన వేతనం బకాయిలు వెంటనే చెల్లించాలని కోరుతూ మున్సిపల్ కార్మికులు శనివారం స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా నాయకులు తిరుపతి రామ్మూర్తి మాట్లాడుతూ.. ప్రభుత్వం 2021లో కార్మికులకు వేతనం పెంచిందని తెలిపారు. అప్పటి నుంచి జూన్ 2023 వరకు పెంచిన వేతనం ఇవ్వలేదని వెంటనే పెండింగ్ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులకు సబ్బులు, దుస్తులు, తవల్స్, కొబ్బరి నూనె,చెప్పులు, బూట్లు, గ్లౌజులు ఇవ్వాలన్నారు. చనిపోయిన కార్మికులకు దహన సంస్కారాలకు పదివేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికుల సంఘం నాయకులు సి హెచ్ వెంకన్న, మోహన్ నాయక్, అబ్రహం, కళావతి, వెంకన్న, లింగయ్య వెంకటేశ్వర్లు, నాగరాజు, రవీందర్, విజయలక్ష్మి సుశీల, కోటయ్య, రాధా, సరోజ, లక్ష్మమ్మ కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



నవతెలంగాణ-పెద్దవూర

మండలంలోని వెల్మగూడెం జెడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో శనివారం ప్రధానోపాధ్యాయులు చీదేళ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్వపరి పాలనదినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా, అధికారులుగా, మంత్రులుగా ఎంఎల్ ఏ లుగా ఒక్కరోజు తమ ప్రతిభా పాటవాలతో తరగతి గదుల్లో తోటి విద్యార్థులకు పాఠాబోధించారు. సీఎంగా పీ యశ్వంత్, కలెక్టర్ గా అఫ్రీన్, జాయింట్ కలెక్టర్‌గా అంకిత, డీఈఓగా శ్వేత, డిప్యూటీ డిఈఓగా కల్పన, ఎంపీడీఓ గా కీర్తన, ఎంఈఓగా వినీత, ప్రధానోపాధ్యాయులుగా శివశంకర్, అటెండర్లుగా శివ, మణిలు వారి విధులు సక్రమంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మార్క శ్రీనివాస్ విద్యార్థులకు బాలల స్వపరి పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి మాట్లాడారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు, వసంత కుమార్, హిమవంత రెడ్డి, రామకృష్ణారెడ్డి, రామాంజి రెడ్డి,సమత, శకుంతల, వెంకటయ్య వ్యాయామ ఉపాధ్యాయుడు నిమ్మల లెనిన్ బాబు, అయోషా, అమ్మ ఆదర్శ పాఠశాల ఛైర్మెన్ లక్ష్మి సురేందర్ పాల్గొన్నారు.

ప్రజలకు అందని సంక్షేమ పథకాలు

నవతెలంగాణ-చిట్యాల



ఖమ్మంలో జాగృతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈసీ రౌండ్ టేబుల్ సమావేశానికి వెళ్తున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు మార్గమధ్యలో చిట్యాలలో నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో యూరియా బస్తాల కోసం లైన్‌లో నిలబడే పరిస్థితులు కాంగ్రెస్ ప్రభుత్వంలో మళ్లీ వచ్చాయన్నారు. రాష్ట్రంలో ఎవర్ని అడిగినా సంక్షేమ పథకాలు అందడం లేదని వాపోతున్నారని తెలిపారు. పచ్చనిపంటపొలాలకు నీరివ్వకుండా ఎండబెట్టేలా చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వం స్పందించి అందరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొలను సునీత వెంకటేష్‌గౌడ్,మాజీ ఏఎంసీ ఛైర్మెన్ ఆది మల్లయ్య,మాజీ మున్సిపల్ వైస్‌ఛైర్మెన్ కూరెళ్ల లింగస్వామి,రామన్నపేట మాజీ ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి బలరాం, రామన్నపేట వలిగొండ ఏఎంసీ వైస్‌ఛైర్మెన్ కంభంపాటి శ్రీనివాస్‌గౌడ్,మాజీ సర్పంచ్ కొలను సతీష్‌గౌడ్,బీఆర్ఎస్ పట్టణ నాయకులు మెండే సైదులు,మర్ల రాంరెడ్డి,కోనేటి ఎల్లయ్య, యాకారి నరేందర్, ఆగుఅశోక్,మర్రి జలంధర్‌రెడ్డి, చిత్రగంటి ప్రవీణ్, బొలుగూరి సైదులు, జిట్టా శేఖర్,ఆవుల ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

ధర్మభిక్షం ఆశయ సాధనకు కృషి

నవతెలంగాణ-మర్రిగూడ



స్వాతంత్ర సమరయోధులు, గీతా పనివారల సంఘం వ్యవస్థాపకులు, మాజీ పార్లమెంట్ సభ్యులు కామ్రేడ్ బొమ్మగాని ధర్మభిక్షం పోరాటాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని గీతా పనివారాల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎరుకల నిరంజన్ గౌడ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని సీపీఐ పార్టీ కార్యాలయంలో ధర్మ భిక్షం 103వ జయంతి వేడుకలు నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా పలువురు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి విప్లవ వందనాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఈదుల బిక్షం రెడ్డి, మండల కార్యవర్గ సభ్యులు బుర్ర శేఖర్, ఆకుల రఘుమయ్య, ఎరుకల యాదయ్య,కౌన్సిల్ సభ్యులు ఆకుల వెంకట్రామ్, మాధగోని నరసింహ, కర్నాటి అంజయ్య, యాదయ్య నరసింహ పాల్గొన్నారు.

మిర్యాలగూడ రూరల్: తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, స్వాతంత్ర్య సమర యోధుడు కామ్రేడ్ బొమ్మగాని ధర్మభిక్షం 103వ జయంతి సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ శనివారం అయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ ధర్మభిక్షం చేసిన సేవలు వెలకట్టలేనివన్నారు. కమ్యూనిస్టు నాయకునిగా సబ్బండ వర్గాలు, పీడిత ప్రజల హక్కుల కోసం ఆయన ఎన్నో పోరాటాలు,త్యాగాలు చేశారని అన్నారు. తన జీవితాంతం బడుగు బలహీన వర్గాల కోసం నిలిచి విలువలు కలిగిన నాయకుడుగా ధర్మభిక్షం అందించిన స్ఫూర్తి నేటి తరాలకూ అనుసరణీయమని జాజుల అన్నారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత వృత్తిదారుల కన్వీనర్ అయిలి వెంకన్న గౌడ్, బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు ఈడిగ శ్రీనివాస్, రావులకొలు నరేష్, పానుగంటి విజయ్, బొంగు వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

చండూర్ : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, మాజీ ఎంపీ బొమ్మగాని ధర్మభిక్షం ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని గీత పనివారల సంఘం నల్గొండ జిల్లా సహాయ కార్యదర్శి పల్లె శంకరయ్యగౌడ్ కోరారు. ధర్మభిక్షం 103వ జయంతిని పురస్కరించుకొని శనివారం చండూరులో ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ చండూరు మండల సహాయ కార్యదర్శులు పల్లె యాదయ్యగౌడ్, బొడ్డు వెంకటేశ్వర్లు, పల్లె నర్సింహ,కాటపల్లి శ్రీను, మల్లేశం, లక్ష కోటి, రాజు తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండ : స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, మాజీ ఎంపీ కామ్రేడ్ ధర్మబిక్షం 103వ జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. పల్లా పర్వత్ రెడ్డి భవన్లో సీపీఐ, గీత పనివారుల సంఘం ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ పల్లా నర్సింహారెడ్డి, గీత పనివారుల సంఘం డివిజన్ కార్యదర్శి కుంభం జయరాములు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి దేప సుదర్శన్ రెడ్డి, నూనె రామస్వామి, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు, జూలూరి వెంకట్రాములు, గంగిడి రాంరెడ్డి,నీలా వెంకటయ్య,ఎండి మైనోద్దీన్,కిన్నెర యాదయ్య,సిపిఐ,గీతా పనివారాల సంఘం నాయకులు జక్కా మాధవరెడ్డి,కాటం గోవర్ధన్, తోటపల్లి నాగేష్, జూలూరి జ్యోతిబస్,కిన్నెర బారిములు, కందుకూరి శ్రీను, ఏశామోని మల్లేష్,గంగలి పార్వతాలు, సంకెపల్లి మోహన్ రెడ్డి,కానమోని వెంకటయ్య, పాత్లావత్ శంకర్ , వి.బక్కయ్య, తదితరులు పాల్గొన్నారు. దేవరకొండ మండలం తాటికోల్ గ్రామంలో గీత, గౌడ సంఘాల ఆధ్వర్యంలో ధర్మ బిక్షం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ గీత సంఘాల సమన్వయ కమిటీ జిల్లా అధ్యక్షులు, డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్, వరికుప్పల శ్రీను, సిహెచ్ విజయ్, లక్ష్మీనారాయణ, లింగయ్య, ఎల్లయ్య, హనుమంతు, అర్జునయ్య ,రాఘవాచారి, వెంకటయ్య, బాలయ్య, అంజయ్య ,శ్రీను పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ మహాసభలను జయప్రదం చేయండి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

ఈనెల 19, 20వ తేదీలలో నల్లగొండ పట్టణంలోని దొడ్డి కొమరయ్య భవనంలో నిర్వహించనున్న ఎస్ఎఫ్ఐ జిల్లా 45వ మహాసభలను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రమాత లక్ష్మణ్ నాయక్ అన్నారు. శనివారం కొండమల్లేపల్లి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టీఎస్ యూటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బక్క శ్రీనివాస్ ఆచారి ఆధ్వర్యంలో మహాసభల వాల్పోస్టర్లు ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ శక్తులకు అప్పగించే విధంగా వ్యవహరిస్తుందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ టీఆర్ఎస్ ప్రభుత్వం సహితం అదే దారిలో విద్యారంగాన్ని నిర్వేదం చేస్తున్నాయన్నారు జిల్లాలో నిర్వహించేటటువంటి ఎస్ఎఫ్ఐ మహాసభ లకు విద్యార్థి సంఘం నాయకులు విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి బూడిద వెంకటేష్, జై చరణ్, నతనియల్, సురేష్, రాము, రాజు, మల్లేష్, దాసు, పావని, మంజుల ,రోజా, నందిని పాల్గొన్నారు.

పద్మశాలీలను తక్కువ శాతం చూపించిన సర్వే

నవతెలంగాణ-మిర్యాలగూడ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కులగణలో వెల్లడైన గణాంకాలలో పద్మశాలి కులంలో 12 లక్షలకుపైగా ఉన్నారని తాజా సర్వేలో ప్రభుత్వం తెలియజేసిందని. కానీ తెలంగాణ రాష్ట్రంలో దరిదాపు 15-16 లక్షల పద్మశాలి కులస్తులు ఉన్నారని బీసీ జెఏసి కన్వీనర్ మారం శ్రీనివాస్ అన్నారు. శనివారం స్థానికంగా జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ పద్మశాలి కులస్తులు గత 13 సంవత్సరాల క్రితమే 12 లక్షల పద్మశాలీలు ఉన్నారని గతంలోనే తెలిసినదన్నారు. గత ప్రభుత్వం సమగ్ర కుటుంబ గణాంకాలను వెల్లడించినట్లయితే పద్మశాలి కులస్తులు దరిదాపు 15 లక్షల నుండి 16 లక్షల జనాభా ఉండే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నల్గొండ, సూర్యాపేట జిల్లా పద్మశాలి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు నల్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి యేశాల విశ్వకుమార్, విద్యుత్ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షులు గజ్జి వెంకటేశం పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే సతీమణి

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ పట్టణానికి చెందిన చినేని శేఖర్ కుమార్తె-కుమారుడిల నూతన పట్టువస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమానికి,నకిరేకల్ పట్టణానికి చెందిన గోళ్ల వెంకటయ్య కుమారుడి వివాహానికి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సతీమణి వేముల పుష్ప హాజరై వారిని ఆశీర్వదించారు.

మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి ఆశీర్వాదం

నవతెలంగాణ-నకిరేకల్



సూర్యాపేట పట్టణ కేంద్రంలోని బాలాజీ కన్వెన్షన్‌హాల్‌లో నిర్వహించిన సూర్యాపేట మాజీ మున్సిపల్ ఛైర్మెన్ పెరుమాళ్ల శ్రీనివాసులు కుమార్తె వివాహానికి నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అదేవిధంగా నకిరేకల్ మున్సిపాలిటీకి చెందిన రావిరాలమల్లయ్య కుమార్తె నూతన పట్టు వస్త్రలంకరణ మహోత్సవానికి హాజరై చిన్నారులను ఆశీర్వదించారు.

ఆరు గ్యారంటీల అమలు కోసం చలో హైదరాబాద్

నవతెలంగాణ-నకిరేకల్

ఎన్నికల ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన 6 గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని, ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సీపీఐ(ఎం)న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఇందూరు సాగర్, ఏఐకెఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అంబటిచిరంజీవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని యానాల మల్లారెడ్డి స్మారక భవన్‌లో చలోహైదరాబాద్ పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు మామిడోజు వెంకటేశ్వర్లు, గజ్జి రవి, పుట్ట సత్తయ్య, చెరుకు సైదులు, బండారు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య మహాసభ జిల్లా కోశాధికారిగా చల్లా లక్ష్మీకాంత్

నవ తెలంగాణ-సూర్యాపేట



జిల్లా ఆర్యవైశ్య మహాసభ కోశాధికారిగా సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన సమాజ సేవకులు చల్లా లక్ష్మి కాంత్ నియామకం అయ్యారు. ఈ మేరకు జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావ్ శనివారం స్థానిక నివాసంలో నియామక పత్రాన్ని ఆయన కు అందజేశారు. చల్లా లక్ష్మి కాంత్ ఎన్నో స్వచ్ఛంద సంస్థల్లో తనదైన శైలిలో సేవలు అందిస్తూ ఎన్నో అవార్డులు పొందారు.చల్లా లక్ష్మి కాంత్ కు జిల్లా ఆర్య వైశ్య మహా సభ కోశాది కారి గా నియామకం సందర్భముగా మిత్రులు, శ్రేయోభిలాషులు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భముగా లక్ష్మి కాంత్ మాట్లాడుతూ తన వంతు గా ఆర్యవైశ్య మహా సభ అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు.తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

రాంబాబు జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-సూర్యాపేట



అభిమాన నాయకుడు కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకులు శనగాని రాంబాబు గౌడ్ జన్మదిన వేడుకల సంబరాలు శుక్రవారం రాత్రి పట్టణంలో అంబరాన్ని అంటాయి. అన్నను అభిమానించే తమ్ముళ్లు ఉదయం నుంచి రాత్రి వరకు జిల్లా కేంద్రంలో పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేయడంతో పాటు ఆలేటి ఆటం వరల్డ్ అనాధ ఆశ్రమంలో నిరాశ్రయులకు అన్నదానం చేశారు. అలాగే జిల్లా కేంద్రంలోని 7వ వార్డులో వార్డు ప్రజలు రాంబాబు గౌడ్ చే బారీ కేక్ కట్ చేయించి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు, ఏడవ వార్డు ప్రజలు పెద్ద ఎత్తున రాంబాబు గౌడ్ నివాసానికి వెళ్లి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాంబాబు గౌడ్ మాట్లాడుతూ తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. సహాయం కోరే ప్రతి ఒక్కరికీ తనకు ఉన్న దాంట్లో నుండి ఆర్థిక చేయూత అందిస్తానని పేర్కొన్నారు.

పెద్దగట్టుకు పోదామా..



- గుట్ట పైకి మకరతోరణం తరలింపు
- నేడు దేవర పెట్టే రాకతో జాతర షురూ
- అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు

నవ తెలంగాణ-సూర్యాపేట/చివ్వెంల

యాదవుల ఆరాధ్యదైవం కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారంగా పేరు గాంచిన గొల్ల గట్టు లింగమంతుల జాతరకు సమయం రానే వచ్చింది. రెండేళ్లకోసారి జరిగే ఈ జాతర నేటి ఆదివారం అర్ధరాత్రి గంపల ప్రదర్శనతో ప్రారంభం కానుంది. సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలం దురాజ్పల్లి గ్రామంలో గల పెద్దగట్టు పై వెలసిన లింగమంతుల స్వామి జాతర తెలంగాణలో రెండో అతిపెద్ద జాతరగా గుర్తింపు పొందింది. ఈ జాతరకు శ్రీ లింగమంతుల స్వామి జాతర, యాదవ గట్టు, గొల్ల గట్టు, పెద్దగట్టు తదితర పేర్లతో పిలుస్తుంటారు. ఉత్సవాలకు తెలుగు రాష్ట్రాల ప్రజలతో పాటు మహారాష్ట్ర, చత్తీస్గఢ్, జార?ండ్ తదితర రాష్ట్రాల నుండి భక్తులు వస్తుంటారు. ఇందుకుగాను ప్రభుత్వం భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేసింది.

గొల్ల గట్టు జాతర...

యాదవ వంశానికి చెందిన ధ్రువ,ధరవర్ష మహారాజు (780 - 793) తన పేరిట గ్రామాన్ని నిర్మించారని,ఆ రాజు నిర్మించిన గ్రామమే దురాజ్ పల్లి గా పేరొందింది. యాదవుల ఆరాధ్య దైవం లింగమంతుల స్వామి కొలువుండే ది గొల్ల గట్టు.

పూర్వకాలంలో యాదవరాజులు ఉండ్రుగొండ గుట్ట మీద శివాలయం, లక్ష్మీనర్సింహస్వామి, లింగమంతుల స్వామి, చౌడమ్మ తల్లి, ఆంజనేయుడి దేవాలయాలు కట్టించారు.రెండేళ్లకు ఒకసారి జరిగే లింగమంతుల జాతర ప్రారంభానికి 15 రోజుల ముందు దిష్టిపూజ మహోత్సవం జరుగుతుంది. మాఘశుద్ధ పాడ్యమి తర్వాత వచ్చే రెండో ఆదివారం దిష్టి కుంభాన్ని, ఉమ్మడి వరంగల్ జిల్లా చీకటాయపాలెం నుంచి దేవరపెట్టెను తీసుకురాగా.. సూర్యాపేట నుంచి మకరతోరణం ఇతర ఆభరణాలు పెద్దగట్టుకు తీసుకొచ్చి అలంకరిస్తారు. ఈనేపథ్యంలో శనివారం స్థానిక గొల్లబజార్ నుండి పెద్దగట్టు పైకి తరలించేందుకు గాను శనివారం స్థానిక గొల్ల బజార్ లో ఉన్న యాదవుల గుడిలో నెలకొన్న మకర తోరణాన్ని భక్తిశ్రద్ధలతో సంప్రదాయాలతో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మకరతోరణాన్ని కదిలించారు. ప్రధానంగా రాజులు గా పిలవబడే వల్లపు వారు, పూజారులు గా పిలవబడే కోడి వారు మకరతోరణాన్ని అందంగా అలంకరించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అలంకరణతో భక్తులంతా మకరతోరణాన్ని భుజాలపై ఎత్తుకుని పట్టణంలో ఊరేగింపు నిర్వహించారు.ఈ సందర్భంగా టూరిజం శాఖ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేనారెడ్డి, రాజ్యసభ మాజీ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్,పాలకవర్గం, యాదవ కులస్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నేటి ఆదివారం నుండి ప్రారంభం కానున్న పెద్దగట్టు జాతర 20 వ తేదీ వరకు ఐదు రోజుల పాటు జరగనున్నది.

కోరికలు తీర్చే లింగన్న..

కోరికలు తీర్చే దేవుడు శ్రీ లింగమంతుల స్వామి పెద్దగట్టు జాతరకు సర్వం సిద్ధమైంది. ఈసారి సుమారు 30 లక్షల మందికి పైగా భక్తులు వస్తారని అంచనా వేసిన అధికారులు ఆ మేరకు ఏర్పాట్లు చేశారు. ఆదివారం అర్ధరాత్రి 12 గంటలకు గంపల ప్రదక్షణ లతో జాతర ప్రారంభం కానున్నది. సంప్రదాయ ప్రకారం శనివారం మకరతోరణాన్ని పట్టణములోని గొల్ల బజార్ లోని యాదవుల ఇంటి నుండి గట్టుపైకి తరలించి స్వామివారికి అలంకరించారు.

జాతరలో మొదటిరోజు.. గంపల ప్రదక్షిణ



జాతరలో ఇది కీలక ఘట్టం. దిష్టి పూజ జరిగిన 15 రోజుల తర్వాత ఆదివారం జాతర ప్రారంభమవుతుంది. మాఘ పౌర్ణమి నాడు కేసారం గ్రామం నుండి చౌడమ్మతల్లి ఉన్న దేవర పెట్టెను తీసుకొని యాదవ రెడ్డి కులస్తులు కాలినడకన బయలుదేరి పెద్దగట్టుకు చేరుకుంటారు. ఈ సందర్భంగా ఓ లింగ...ఓ లింగా అంటూ గజ్జల లాగులు, భేరి చప్పుళ్లు, కత్తులతో,కటారు లతో విన్యాసాలు చేస్తారు. మంద గంపలతో దేవాలయం చుట్టూ భక్తులు ప్రదక్షణలు చేస్తారు. మెంత బోయిన, రెడ్డి, గొర్ల, మున్నా వారి సమక్షంలో రెండు బోనాలు చేసి పూజలు నిర్వహిస్తారు. అనంతరం రాజులు, పూజారులు, గొల్ల కులస్తులు అవసరాలు (కత్తులను కడుపునకు అంటుకోవడం) పెడతారు. గొర్రెలను అవసరాలను పెట్టి పూజిస్తారు.బోనాల సమర్పణ ముందుగా మెంత బోయిన, మున్నా, రెడ్డి వంశీయులు బోనాలు చేస్తారు. అదేవిధంగా భక్తులు తమ వెంట తెచ్చిన జంతువులను బలి ఇవ్వడం తో లింగమంతుల స్వామి, చౌడమ్మ కు బోనం సమర్పించడం ఆనవాయితీ. ప్రత్యేకమైన పూజా సామగ్రితో నిష్ఠతో వండుతారు. కొత్త కుండను పసుపు కుంకుమలతో అలంకరించి తమలపాకులు కట్టి వండిన బోనాలను డప్పు చప్పుళ్ళ, గజ్జల లాగులతో విన్యాసాలు చేస్తూ సమర్పిస్తారు.

రెండో రోజు.. చౌడమ్మ బోనాలు

జాతరలో రెండవ రోజు సోమవారం చౌడమ్మతల్లి బోనాలు సమర్పిస్తారు. ఇందులో భాగంగా మున్నా వంశీయు లు తెచ్చిన బద్దె పాల గొర్రె, రెడ్డి వంశీయులు తెచ్చిన వర్ధ గొర్రె, మంతెన బోయిన వారు తెచ్చిన తొలి గొర్రెలను మొదటగా అమ్మవారి ముందు నిలబెట్టి అవసరాలు (కటార్లు అంటించడం) చేస్తారు. అనంతరం మున్నా వంశీయులు ఉపవాసముండి తెచ్చిన భద్దే పాల గొర్రెలు అమ్మవారికి బలి ఇస్తారు. అనంతరం గొర్రె ఆయాలు, సాయాలు(పేగులు, లివర్, కిడ్నీలు, నల్లడా, గుండె మాంసం) నెయ్యిలో వేసి వంట చేస్తారు. మున్నా వంశీయులు యజమానులుగా మెంత బోయినవారు జాగిలాలు గా వ్యవహరించి మున్నవారు పట్టుకోగా మెంత బోయిన వారు బండ పై వేసిన అన్నం నేరుగా నోటితో తింటారు.

మూడవరోజు.. చంద్ర పట్నం

మూడోరోజు మంగళవారం మెంత బోయిన వారు తీసుకొచ్చిన పూజా సామాగ్రి తెల్ల పిండి, పచ్చ పిండి, పసుపు కుంకుమలతో రాజులు, పూజారులు, బైకన్లు కథలు చెపుతారు. చెక్క పై పసుపు కుంకుమలు వేసి అందంగా పట్నం వేస్తారు. అనంతరం యాదవ వంశీయులు స్వామివారి కల్యాణం జరిపిస్తారు. దీంతో చంద్ర పట్నం స్వామివారి కళ్యాణం తంతు ముగుస్తుంది. సాయంత్రం వరకు మెంత బోయిన వారు కేసారం గ్రామం చేరుకుంటారు.

నాల్గవరోజు.. నెలవారం

జాతరలో నాలుగో రోజు బుధవారం జరిగే కార్యక్రమం కేసారం గ్రామం నుండి పాలు తీసుకొచ్చి రెండు కొత్త బోనం కుండల్లో పాలు పొంగిస్తారు. అనంతరం మున్నా వారి గొర్రెను బలిస్తారు. ఈ సందర్భంగా బై కాన్లు భక్యులు కథలు చెప్పడం ద్వారా తంతు పూర్తి చేస్తారు. బలి ఇచ్చిన గొర్రెలకు సగం బై కాన్లు, మెంత బోయిన వారికి సగం ఇస్తారు. అనంతరం ఆయా వంశీయులకు ఆ మాంసాన్ని వండుకుని తినడం ఆనవాయితీ .ఇలా తినడం వల్ల వంశాభివృద్ధి అవుతుందని వారి నమ్మకం.

ఐదో రోజు.. ముగింపు

జాతరలో ఐదో రోజు గురువారం లింగమంతుల స్వామి దర్శనార్థం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తారు. జాతర తంతు అంతా పూర్తయిన తర్వాత మొత్తం భక్తులు తుదిసారిగా మొక్కులు చెల్లించి ఇంటి ముఖం పడతారు. దీంతో జాతర ముగిసినట్లు ప్రకటిస్తారు. శంభు లింగా అంటూ ఐదు రోజుల పాటు స్వామివారిని పూజించిన లింగమంతుల స్వామీ భక్తులు తిరిగి తమ తమ స్వగ్రామాలకు పయనమవుతారు. అనాదిగా సాంప్రదాయంగా, లింగమంతుల ఆచారంగా వస్తున్న గొల్లగట్టు జాతరలో మొక్కులు చెల్లించి రెండేళ్ల తర్వాత మరోమారు ఇంతే ఘనంగా జాతరకు వస్తామని లింగమంతుల స్వామి కి చెప్పి మరీ వెళ్తారు. ఐదు రోజులపాటు కొండకోనల్లో ఆటపాటలతో భేరీల చప్పుళ్ళతో, ఆ లింగమయ్య నామస్మరణలో భక్తులు ఆనందపారవశ్యంతో పెద్దగట్టు జాతర నిర్వహిస్తారు.ఇందుకు గాను కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, యస్పీ సన్ ప్రీత్ సింగ్ ల ఆధ్వర్యంలో గుట్ట పైన కింద పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు. పెద్దగట్టు జాతర జయప్రదం కోసం వారు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ అధికారులు, సిబ్బంది ని అప్రమత్తం చేస్తున్నారు.

పెద్దగట్టు జాతర వాహనాల మళ్ళింపు.. పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు

పెద్దగట్టు జాతర సందర్భంగా జాతీయరహదారి (ఎన్హెచ్) 65పై వాహనాల మళ్లింపునకు రూట్ మ్యాప్ చేసిన సూర్యాపేట జిల్లా పోలీసులు నేడు ఆదివారం తెల్లవారు జాము నుండి జాతీయ రహదారి 65 పై వాహనాల మళ్ళింపు అక్షలు ఉంటాయని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ వెల్లడించారు.

మళ్ళింపు (1) నార్కట్ పల్లి వద్ద..

హైదరాబాద్ నుండి విజయవాడ వైపు వెళ్ళు వాహనాలను నార్కట్ పల్లి వద్ద మళ్లించి నల్గొండ వైపుగా మిర్యాలగూడ, హుజూర్నగర్, కోదాడ మీదుగా విజయవాడకు పంపడం జరుగుతుంది.

మళ్ళింపు (2) కోదాడ వద్ద..

విజయవాడ నుండి హైదరాబాద్ వెళ్ళే వాహనాలను, కోదాడ వద్ద మళ్లించి హుజూర్నగర్, నేరేడుచర్ల, మిర్యాలగూడ, నల్గొండ, నార్కట్ పల్లి మీదుగా హైద్రాబాద్ మళ్ళించడం జరిగినది.

మళ్ళింపు(3)

హైద్రాబాద్ నుండి ఖమ్మం వెళ్ళే వాహనాలను టేకుమట్ల వద్ద జాతీయ రహదారి 365 %దీదీ% మీదుగా వెళ్లాలి.

సూర్యాపేట-కోదాడ వెళ్ళే వాహనాల మళ్ళింపు

కోదాడ, మునగాల, గుంపుల మీదుగా సూర్యాపేట పట్టణానికి వచ్చే ఆర్టీసీ బస్సులు, ఇతర చిన్న ప్రజా రవాణా వాహనాలు ఎస్సారెస్పీ కెనాల్ నుండి టీటిగుడెం మీదుగా సూర్యాపేట పట్టణానికి పంపడం జరుగుతుంది.

సూర్యాపేట పట్టణం నుండి కోదాడ వెళ్ళే ఆర్టీసీ బస్సులు, ప్రజా రవాణా వాహనాలు కుడ కుడ గ్రామం మీదుగా ఐలాపురం వద్ద ఖమ్మం జాతీయరహదారి మీదుగా రాఘవపురం స్టేజి నుండి నామవరం గ్రామం మీదుగా జాతీయరహదారి 65పై గుంజలూరు స్టేజి వరకు మళ్లించి కోదాడ, విజయవాడ వైపుకు పంపించడం జరుగుతుంది.

భక్తుల వాహనాల పార్కింగ్ స్థలాలు..

మొదటి పార్కింగ్ ప్రదేశం: సూర్యాపేట మీదుగా జాతర కు వచ్చే భక్తుల వాహనాలను జాతీయ రహదారి 65 మీద గల హెచ్పీ పెట్రోల్ బంక్ నుండి రాంకోటి తండాకు వెల్లు మార్గంలో వాహనాల పార్కింగ్ కు ద్విచక్ర వాహనాలను, కార్లు, ఆటోలు, ట్రాక్టర్లు, ఇతర వాహనాల కోసం పార్కింగ్ స్థలం ఏర్పాటు.

రెండవ పార్కింగ్ ప్రదేశం: గరిడేపల్లి, పెనపహడ్ వైపుగా జాతరకు వచ్చే భక్తుల వాహనాలను కలెక్టర్ పాత కార్యాలయం వెనుక గల స్థలంలో భారి పార్కింగ్ స్థలం ఏర్పాటు.

మూడవ పార్కింగ్ ప్రదేశం: కోదాడ, మునగాల, గుంపుల వైపుగా జాతర కు వచ్చే భక్తుల వాహనాలను ఖాసింపేట గ్రామం వెల్లు మార్గంలో పార్కింగ్ స్థలం ఏర్పాటు.

నాలుగోవ పార్కింగ్ ప్రదేశం :మోతె, చివ్వెంల మీదుగా జాతరకు వచ్చే భక్తుల వాహనాలను చివెవ్వంల మీదుగా మళ్లించి మున్యానాయక్ తండా వద్ద(గట్టుకు వెనకాల) పార్కింగ్ స్థలం కేటాయించడం జరిగినది.

సహకార సంఘాల పదవి కాలం పొడిగింపు హర్షణీయం

నవ తెలంగాణ-కోదాడ టౌన్




తెలంగాణ రాష్ట్రంలోని వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘాల పాలకవర్గాల పదవీ కాలాన్ని పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం జీవో 74ను జారీ చేసింది. పీఏసీఎస్ సంఘాల పదవీకాలం శు క్రవారంతో ముగిసింది. దాంతో రాష్ట్ర ప్రభుత్వం పీఏసీఎస్ పాలకవర్గాన్ని ఆరు నెలలు పొడిగించినందుకు కోదాడ నియోజకవర్గంలో ఉన్న పిఏసిఎస్ చైర్మెన్లు మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు చైర్మెన్లు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి ఆరు నెలలు పొడిగించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ కొండ సైదయ్య, కాపుగల్లు చైర్మన్ నంబూరి సూర్యం, ఎర్రవరం చైర్మన్ నల్లజాల శ్రీనివాసరావు, అనంతగిరి చైర్మన్ దేగ బాబు, కోదాడ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి, చిమిర్యాల చైర్మన్ కొత్త రఘుపతి, చిలుకూరు చైర్మన్ జనార్ధన్, నడిగూడెం చైర్మన్ కొల్లు రామారావు, బేతవోలు చైర్మెన్ రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

మొక్కల పట్ల శ్రద్ధ వహించాలి

- అడిషనల్ కలెక్టర్ రాంబాబు


నవతెలంగాణ-మునగాల



నర్సరీలలో అన్ని రకాల పట్ల ప్ర త్యేక శ్రద్ధ వహించాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ పి.రాంబాబు సూచించారు. శనివారం బరాఖత్ గూడెంలో నర్సరీని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ మొక్కల పెంపకం లో నిర్ల క్ష్యంగా తగదన్నారు.వేసవిలో మొక్కలు ఎండి పోకుండా జాగ్ర త్తగా నీటి ని అందించాలన్నారు. అనంతరం గ్రామ పంచాయతీ లో రికార్డుల ను పరిశీలించారు. నూరు శాతం ఇంటి బిల్లులను వసూళ్ళు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వలిగొండ ఆంజనేయులు, ఎంపిడిఓ ర మేష్ దీన్ దయాళ్,ఎంపిఓ దారా శ్రీనివాస్,ఎపిఓ శైలజ, ఆర్ఐ నారపరాజు రామారావు. పంచాయతీ సెక్రటరీ శ్వేత పాల్గొన్నారు.

ఘనంగా నరసింహుని నిత్యకల్యాణం

నవతెలంగాణ-మఠంపల్లి



మట్టపల్లి మహాక్షేత్రంలో శనివారం శ్రీ స్వామి వారి నిత్యకల్యాణం దేవాలయ అర్చకులు అద్దేపల్లి లక్ష్మణాచార్యులు, ఫణిభూషణ మంగాచార్యులు, పద్మనాభా చార్యులు, లక్ష్మీనరసింహ మూర్తి వార్లచే శాస్త్రోతముగా ఘనంగా నిర్వహించారు.కల్యాణంలో శ్రీమన్నారాయణ,గుంజ నాగరాజు, రాజశేఖర్ రెడ్డి దంపతులు జరిపారు.

వ్యవసాయ రంగంలో సుస్థిరత సాధించాలి



- కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్

నవతెలంగాణ-గరిడేపల్లి

వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై రైతాంగం అవగాహన పెంచుకొని సుస్థిరమైన వ్యవసాయాన్ని సాధించాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజ్ నందలాల్ పవార్ అన్నారు. గరిడేపల్లి మండలం గడ్డిపల్లిలోని కృషి విజ్ఞాన్ కేంద్రాన్ని ఆయన శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా కేవీకే ద్వారా రైతులకు అందుతున్న సేవలను శిక్షణ కార్యక్రమాలను, వ్యవసాయ విస్తరణ కార్యక్రమాలపై కెవికేలో ఉన్న జీవన ఎరువులు ఉత్పత్తి కేంద్రం, భూసార పరీక్ష కేంద్రం, అజోల్ల యూనిట్‌తో పాటు పలు వ్యవసాయ రంగ విషయాలపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతాంగం వ్యవసాయ రంగంలో వస్తున్న విప్లవాత్మకమైన మార్పులపై, శాస్త్రీయ సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంచుకొని వ్యవసాయ రంగంలో ముందుకెళ్లాలని ఆయన సూచించారు. రోజురోజుకు తగ్గిపోతున్న భూసారంపై రైతాంగం ప్రత్యేక దృష్టి సారించాలని భూ సారం పెరిగేందుకు రైతులు పంట మార్పిడి విధానాన్ని అమలు చేయాలని ఆయన కోరారు. కెవికె శాస్త్రవేత్తలు రైతాంగానికి మరింత సేవ చేసే విధంగా వ్యవసాయ అనుబంధ కార్యక్రమాలను రూపొందించి వాటిపై శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అనంతరం కెవికెలోని భూసార పరీక్ష కేంద్రాన్ని, నేరుగా విత్తే పద్ధతిలో వరి సాగు, షేడ్ నెట్ లో కూరగాయల నారు పెంపకం, వర్మి కంపోస్ట్ యూనిట్, మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్, సెరికల్చర్ యూనిట్ ను సందర్శించి ఈ కేంద్రాలన్నీ రైతులకు ఏ విధంగా ఉపయోగపడుతున్నాయో శాస్త్రవేత్తలను అడిగి తెలుసుకున్నారు. దీనిలో భాగంగా హార్టికల్చర్ పాలిటెక్నిక్ విద్యార్థులతో మాట్లాడి కోర్స్ ఉపయోగాలను వివరించారు. భవిష్యత్తులో గడ్డిపల్లిలోని కెవికెలో జరిగే కార్యక్రమాలకు ప్రభుత్వం నుంచి మరింత సహకారాన్ని అందించేందుకు సిద్ధంగా ఉన్నామని ఆయన తెలిపారు. అనంతరం కెవికె ద్వారా రైతులు పొందుతున్న ప్రయోజనాలపై కేవీకే శాస్త్రవేత్తలు జిల్లా కలెక్టర్ కు వివరించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి జి శ్రీధర్ రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ బి శ్యాంసుందర్ ప్రసాద్, హుజూర్నగర్ ఏడిఏ రవికుమార్, గరిడేపల్లి మండల వ్యవసాయ అధికారి ప్రియతమ కుమార్ శాస్త్రవేత్తలు డి నరేష్, ఏ కిరణ్, టి మాధురి, డి ఆదర్శ్, ఎస్ సుగంధితో పాటు కేవీకే సిబ్బంది ఏ నరేష్, బి ఉపేందర్, ఎం సైదులు, బి రామ్ రెడ్డి, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసులు బాధ్యతగా పని చేయాలి

- జాతరకు వచ్చే భక్తులకు అసౌకర్యం కలగవద్దు
- జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

నవతెలంగాణ-చివ్వెంల



దురాజుపల్లి పెద్దగట్టు జాతర బందోబస్తు విధుల నిర్వహణలో పోలీసులు బాధ్యతగా సహనంతో పని చేయాలని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశించారు. పెద్దగట్టు వద్ద నిర్వహించిన పోలీసుల సిబ్బంది సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వందల సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ జాతరకు అత్యధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నదని అన్నారు. జాతరకు వచ్చే భక్తులు ప్రతిఒక్కరూ దేవుడి దర్శనం కోసం వస్తారు, వారికి అవకాశం కల్పించాలన్నారు. సమస్యలు వస్తే సంబంధిత అధికారులకు తెలియజేయాలని కోరారు. సమయానికి విధులకు హాజరు కావాలని ఏ ఒక్కరు బాధ్యతారాహితంగా ప్రవర్తించకూడదని, రిలీవర్ వచ్చే వరకు విధులు వదిలి వెళ్ళవద్దన్నారు.

విధుల్లో 2000 మంది సిబ్బంది వివరాలు

సూర్యాపేట జిల్లా పోలీసు సిబ్బందితో పాటుగా నల్గొండ, వికారాబాద్, మహబూబ్ నగర్, సంగారెడ్డి, నాగర్కర్నూల్, నారాయణపేట, వనపర్తి, జోగులాంబ గద్వాల, ఖమ్మం, మహబూబాబాద్, కొత్తగూడెం జిల్లాల సిబ్బంది విధుల్లో ఉంటారు.

ఏఎస్పీ 2, డీఎస్పీ 10, సీఐ 35, ఎస్సైలు 148, ఏఎస్సైలు, హెడ్ కానిస్టేబుల్ 400, మహిళా సిబ్బంది 200 షీ టీమ్స్ బృందాలు, మఫ్టి సిబ్బంది, సీసీఎస్ సిబ్బంది, టెక్నికల్ టీం సిబ్బంది, డాగ్ స్క్వాడ్, రోప్ టీమ్స్, పోలీసు కళాబృందాలు వాలంటీర్స్, షిటమ్స్, సెక్యూరిటీ సర్వే లైన్ టీమ్, కమ్యునికేషన్ సిబ్బంది విధులు నిర్వర్తిస్తారు. మొత్తం 2000 మంది సిబ్బంది విధుల్లో ఉంటారు.

మహిళా భద్రతకు 50మందితో షీటీం బృందాలు

పెద్దగట్టు జాతర సందర్భంగా మహిళా భక్తుల కోసం భద్రత దృష్ట్యా 50 మందితో షీ టీం బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ షీ టీం బృందాలు ప్రజల్లో కలిసిపోయి ఎవరైనా మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ఇబ్బందులకు గురిచేసిన అలాంటి వారిని గుర్తించి అదుపులోకి తీసుకోవడం జరుగుతుంది. అలాగే మహిళలకు అందుబాటులో ఉండే విధంగా వీరు ప్రత్యేక డ్రెస్ లో ఉంటారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ నాగేశ్వర రావు, ఏఆర్ అధనపు ఎస్పి జనార్ధన్ రెడ్డి, డీఎస్పీలు రవి, శ్రీధర్ రెడ్డి, మట్టయ్య, నరసింహ చారి, సీఐ రాజశేఖర్, స్థానిక ఎస్సై మహేశ్వర్, సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్సారెస్పీ కాల్వపై పర్యవేక్షణ కరువు

- మోటార్ల ద్వారా నీరు అక్రమంగా తరలింపు
- మండలంలో చెరువులకు చేరని నీరు

నవతెలంగాణ-నూతనకల్






ఎస్సారెస్పీ జలాలను యాసంగి సమయానికి నీటిని అందించడంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు సంబంధిత అధికారులు పూర్తిగా విఫలమై తీరు మండలంలో స్పష్టంగా కనబడుతోంది. పక్క మండలమైన మద్దిరాలకు ప్రధాన కాలువ ఉన్న గేటును పూర్తిగా గుర్తు తెలియని వ్యక్తులు లేపడంతో ఆ మండలంలో కొన్ని గ్రామాలకు నీరు వెళ్లి వృధాగా పాలేరు వాగులో కలుస్తున్నాయని విశ్వసనీయ సమాచారం. కానీ ఈ మండల అధికార పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం మండల ఎస్సారెస్పీ ఏఈ పర్యవేక్షణ లోపంతో చెరువుల కుంటలకు నీరు అందక పూర్తిగా ఎండిపోతున్నాయి. దీంతో భూగర్భ జలాలు అడుగంటి రైతు సాగు చేసిన విస్తీర్ణంలో సగ భాగానికి కన్నా ఎక్కువగా ఎండిపోయి తీవ్ర నష్టాల పాలవుతున్నారు. పూర్తి పెట్టుబడి పెట్టి పొట్టదశకు వచ్చే సమయానికి ఉండిపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎకరాకు సుమారు రూ.30 వేల పెట్టుబడి పెట్టి చేతికందే దశలో పొలం బీటలు భారీ ఎండిపోతున్నాయి.

ఇటీవల మండల పరిధిలోని ఎర్ర పహాడ్ గ్రామానికి చెందిన రైతులు ఎస్సారెస్పీ కాలువలో నిలబడి ధర్నా కూడా చేశారు. ఎన్ని ఆందోళన కార్యక్రమాలు చేపట్టినా నిమ్మకు నీరెత్తిన విధంగా ప్రస్తుత ప్రజాప్రతినిధులు సంబంధిత అధికారులు వ్యవహరిస్తున్నారని రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వం ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయంతో రెండు పంటల చివరి వరకు సాగునీరు నీటిని సరఫరా చేస్తారని ఆశతో మండల పరిధిలోని 17 గ్రామపంచాయతీలలో సుమారు 12,087 ఎకరాల భూమిని రైతులు వరి పొలాన్ని సాగు చేశారు. అందులో సగానికి పైన పొలాలు ఎండిపోవడం జరిగిందని అధికారులు ప్రజాప్రతినిధుల సమన్వయ లోపంతో రైతుల తీవ్ర నష్టానికి గురి అవుతున్నమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కొంతమంది రైతులు మోటార్ల ద్వారా అక్రమంగా తరలిస్తున్న నీటిని అందించిన సంఘటనలు మండల రైతులు గుర్తుతెచ్చుకుంటున్నారు. గత ప్రభుత్వ మాదిరిగానే అధికారులు కాల్వపై పర్యవేక్షించి అరికట్టి కాల్వకు అడ్డంగా ఉన్నా వాళ్లను కట్టలు, రాళ్లను తొలగించి అన్ని గ్రామాల చెరువుల కుంటలు నింపాలని కోరుతున్నారు.

ప్రజాప్రతినిధులు అధికారులు పూర్తిగా విఫలం



గోదావరి జలాలు ప్రాజెక్టులో నిండుగా ఉన్నప్పటికీ పరిపాలన లోపంతో అధికారులు, ప్ర జా ప్ర తి ని ధు ల సమన్వయ లోపంతో అన్ని గ్రామాల చెరువులు కుంటలు నింపడంలో పూర్తిగా విఫలమయ్యారని బీఆర్ఎస్ మండల నాయకులు గార్లుల లింగరాజు విమర్శించారు. ఇప్పటికైనా స్పందించి గత ప్రభుత్వం, గత శాసనసభ సభ్యులు ప్రత్యేక కృషితో నీటిని విడుదల చేసిన తీరుగా ప్రస్తుత అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసే కాల్వపై ఉన్న అక్రమ మోటార్లను తొలగించి అన్ని గ్రామాల్లోని చెరువుల కుంటలు నింపి ఎండిపోతున్న పంట పొలాలను కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

-బీఆర్ఎస్ నాయకులు గార్లుల లింగరాజు

34వ సబ్ జూనియర్ బాలబాలికల జిల్లా కబడ్డీ జట్టు ఎంపిక

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

యాదగిరిగుట్ట మండలం సైదాపురం శనివారం యూపీఎస్ పాఠశాల క్రీడా మైదానంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన సబ్ జూనియర్ బాలబాలికల సెలక్షన్‌లో సుమారు 180 మంది పాల్గొన్నారు. సెలెక్షయిన క్రీడాకారులు ఈనెల 20 నుంచి 23 వరకు వికారాబాద్ జిల్లాలో జరుగు 34వ రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు పూలెపాక అశోక్, సీనియర్ నాయకులు కనుకుల సిదా రెడ్డి, జిల్లా ప్రధానకార్యదర్శి పూల నాగయ్య, జిల్లా కోశాధికారి కుమార్, ఫిజికల్ డైరెక్టర్ మాదాసు జోసఫ్, చింతం విజయ్ కుమార్, సురేందర్, రామ్ కొండల్ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
యాదాద్రి భువనగిరి
ఆదివారం | ఫిబ్రవరి 16, 2025 | www.navatelangana.com

బిక్కేరు వాగు పరివాహక రైతులతో ప్రభుత్వ విప్

నవతెలంగాణ-ఆలేరు టౌన్

బిక్కేరువాగు పరివాహక రైతులను ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య శనివారం కలుసుకున్నారు.మోత్కూరు మండలకేంద్రంలో గలగలపారుతున్న బిక్కేరువాగును బీర్ల అయిలయ్య సందర్శించారు.గుండాల మండలం నుండి మోత్కూరు మీదుగా ఆత్మకూరు ముఖ్య నాయకులు,కార్యకర్తల సమావేశానికి వెళ్తున్న సందర్భంగా బిక్కేరు వాగుపై రైతులు సంతోషంతో వాగు వీక్షిస్తున్న సందర్భంగా వారిని చూసి ఆగి రైతులతో మాట్లాడారు. దీంతో రైతులు సంతోషం వ్యక్తం చేసి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రెండు సార్లు ఈ వాగు ద్వారా మా పంట పొలాలు,గ్రామాల చేరువులకు నీళ్ళు అందించినందుకు ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్యకు, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



సంక్షేమపథకాలపై సుప్రీంకోర్టు వ్యాఖ్యలు దురదృష్టకరం

- వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కౌన్సిల్ సభ్యులు కొండమడుగు నర్సింహ

నవతెలంగాణ-భువనగిరి

సంక్షేమ పథకాలపై సుప్రీంకోర్టు వ్యాఖ్యలు దురదృష్టకరమని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐఏడబ్ల్యూయూ) జాతీయ కౌన్సిల్ సభ్యులు కొండమడుగు నర్సింహ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.సుప్రీంకోర్టు న్యాయమూర్తి వ్యాఖ్యలు శ్రామికుల శ్రమను, సామాజిక తరగతులను అవమానించే విధంగా ఉన్నాయని తెలిపారు. వాస్తవాల ఆధారంగా సుప్రీంకోర్టు తిరిగి పరిశీలించాలని కోరుతున్నామని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం వాస్తవాలను సుప్రీంకోర్టు ముందుంచాలని డిమాండ్ చేశారు. రేషన్ కార్డులు, సంక్షేమ పథకాలు ఇవ్వడంతో ప్రజలు ఇంటి దగ్గరే ఉంటున్నారాన్న సుప్రీంకోర్టు వ్యాఖ్యలు అత్యంత బాధను కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. వ్యవసాయ కార్మికులు, గ్రామీణ పేదలు, ఇతర కార్మికులు పని చేయకుండానే 2 లక్షల కోట్ల జీడీపీ వచ్చిందా ? దేశంలో 33 కోట్ల మెట్రిక్ టన్నుల ఆహార ధాన్యాలు పని చేయకుండానే ఉత్పత్తయ్యాయా? అని ప్రశ్నించారు.కోర్టు వాస్తవాలను పరిశీలిస్తే శ్రమ చేసే వారు కూర్చోవడానికి ఇష్టపడరని, గ్రామాల్లో పనులు లేక కోట్లాది మంది వలసలు వెళ్తున్నారనే విషయం అర్థమవుతుందని తెలిపారు. పట్టణాలలో వారి జీవితం ఎంత దుర్భరంగా ఉందో కోర్టుకు తెలియంది కాదని చెప్పారు. ప్రజా ప్రయోజనాల కేసులు వచ్చినప్పుడు న్యాయమూర్తులు అత్యున్నతంగా వ్యవహరించేవారనీ దురదృష్టకరంగా ఇటీవల కాలంలో కోర్టులు సామాజిక న్యాయం, మతసామరస్యం, శ్రమజీవులపై హేళనగా మాట్లాడుతున్న ఘటనలు చూస్తున్నామన్నారు. ఇది రాజ్యాంగస్ఫూర్తికి భిన్నంగా ఉన్నదని చెప్పారు. భారత రాజ్యాంగమన్న, న్యాయవ్యవస్థ అన్న తమకు గౌరవమున్నదని, కాకపోతే ఇలాంటి వ్యాఖ్యలు సామాజిక తరగతులను అవమానించే విధంగా ఉన్నాయని పేర్కొన్నారు.

ఆరుగ్యారంటీల అమలులో ప్రభుత్వం విఫలం

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

ప్రభుత్వం ఏర్పాటై 14 నెలలు పూర్తయినా ఇప్పటివరకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో విఫలమైందని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బేజాడికుమార్ అన్నారు. శనివారం యాదగిరిగుట్ట మండలం కాచారం, తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంతంరెడ్డి ఎన్నికల నాడు ప్రకటించిన 6 గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని 420(ఫోర్ ట్వంటీ) హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 20వ తేదీన నిర్వహించే చలో హైదరాబాద్ పోస్టర్లను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కోశాధికారి బర్మ బాబు, భారత కార్మిక సంఘాల సమాఖ్య జిల్లా నాయకులు సుంచు ఆంజనేయులు, బీబీనగరం బాబు, హమాలీసంఘం అధ్యక్షులు ఇప్ప భిక్షపతి, సీనియర్ నాయకులు సుంచు రాములు, గ్యార నరసింహులు, బీబీనగరం ఐలయ్య పాల్గొన్నారు.



ఆటో డ్రైవర్లను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం

నవతెలంగాణ-భువనగిరి

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో కొచ్చి 15 నెలలు గడుస్తున్నా ఆటో డ్రైవర్లను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ ఆరోపించారు.శనివారం రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆటో యూనియన్ జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కొత్త బస్టాండ్ ఎదురుగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు గనబోయిన వెంకటేష్ ప్రధానకార్యదర్శి సామల భాస్కర్, ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్‌బాబు, నాయకులు కొత్త కృష్ణ, భూపాల్‌రెడ్డి, సాధనమైన వెంకటేష్, గుర్రాల పాండు, బోడచంద్రయ్య, బండి రమేష్, బోయిని భిక్షపతి,రచ్చమోహన్‌దాస్, రాములు, వెంకటేష్, రాజు, శ్రీనివాస్, వెంకటయ్య పాల్గొన్నారు.



గొర్రెల మందపై వీధికుక్కలు దాడి

నవతెలంగాణ-బీబీనగర్

గొర్రెల మందపై వీధికుక్కలు దాడి చేసిన ఘటన శుక్రవారం రాత్రి మండలంలోని రాఘవాపురం గ్రామంలో చోటుచేసుకుంది. బాధితుడు తెల్జూరి నర్సింహ తెలిపిన వివరాల ప్రకారం... రోజు మాదిరిగా తన గొర్రెల మందను తన సొంత వ్యవసాయబావి దొడ్డి వద్ద మందను వదిలిపెట్టి తన ఇంటికి వెళ్లారు, అర్ధరాత్రి వీధికుక్కలు మందపై దాడి చేయగా 17 గొర్రెలు మృత్యువాత పడ్డాయి. వాటి విలువ సుమారు రూ.1.70 లక్షలు ఉంటుంది. విషయం తెలుసుకున్న గొర్రెలు మేకలపెంపకందారుల సంఘం జిల్లా సహాయకార్యదర్శి ఎల్లాంల సత్యనారాయణ మృతిచెందిన గొర్రెలను పరిశీలించారు.నర్సింహులును ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.



16 నుంచి 28 వరకు మరోసారి కులగణన సర్వే

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

తెలంగాణలో తొలిసారి చేపట్టిన కులగణన సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే)లో ఎవరైతే వివిధ కారణాలచే నమోదు చేసుకో లేదో అటువంటి వారి కోసం మరోసారి సర్వే నిర్వహణ ఉంటుందని కలెక్టర్ హనుమంతరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ నెల 16 నుంచి 28 వరకు సర్వేను నిర్వహిస్తామని, ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు టోల్ ఫ్రీ నెంబర్ 040-211111111 కి ఫోన్ చేయవచ్చని,ప్రజాపాలన సేవా కేంద్రాలలో, అలాగే ఆన్లైన్‌లో ఫారంను డౌన్లోడ్ చేసుకొని దానిని సంబంధిత ప్రజాపాలన కేంద్రాలలో ఇచ్చి ప్రజలు తమ వివరాలను నమోదు చేసుకోవచ్చని ఎర్కొన్నారు.ప్రజా పాలన సేవా కేంద్రాలు (PPSK) నేరుగా కేంద్రాలకు వెళ్ళి నమోదు చేసుకోవాలన్నారు.ఆన్లైన్ సర్వే ఫారం ద్వారా https://seeepcsurvey.cgg.gov.in సైట్ లో నింపి, సంతకం చేసి దగ్గరలో ఉన్న ప్రజా పాలన సేవా కేంద్రాలు ఇవ్వాలన్నారు.ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, సర్వేకు సహకరించాలని, పూర్తి వివరాలను ఇవ్వాలని కోరారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

యాదగిరిగుట్ట మండలం మాసాయిపేట శనివారం, మైలారం మౌనిక స్వామి వివాహ వేడుకల్లో మాజీ వార్డు సభ్యులు కళ్లెం విజయ జహంగీర్‌గౌడ్ పాల్గొని, వధూవరులను ఆశీర్వదించారు.తమ సొంత నిధులతో రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట మండల వర్కింగ్ ప్రెసిడెంట్, పీఏసీఎస్ డైరెక్టర్ యేమాల ఎలేందర్‌రెడ్డి, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు పాండవుల సత్య ప్రకాష్, మాజీ కోఆప్షన్ ఎండి యాకుబ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గజం లచ్చినర్సు, వాకిటి పాండు, గొట్టిపర్తి బాలరాజు, సంగి విజయ్ తదితరులు పాల్గొన్నారు.



అశోక్‌గౌడ్‌ను సన్మానించిన ప్రదీప్

నవతెలంగాణ-ఆలేరుటౌన్

యాదాద్రి భువనగిరి జిల్లా బీజేపీ అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన ఉట్కూరి అశోక్ గౌడ్‌ను జిల్లా ఐటీ విభాగం సెక్రెటరీ బిర్కూరి ప్రదీప్ మర్యాదపూర్వకంగా కలుసు కొని శాలువాతో ఘనంగా సన్మానించారు. హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ ప్రవేశపెడుతున్న అభివృద్ధి,సంక్షేమ పథకాల అమలు గురించి ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు.



దివ్య విమాన గోపురం బంగారు పనులు పూర్తి

- 65 కిలోల 85 గ్రాముల ఉపయోగం
- 19 నుండి 23 వరకు ఉత్సవ మహోత్సవం
- ఈఓ భాస్కర్‌రావు

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

యాద గిరి గుట్ట లక్ష్మి నరసింహ స్వామి ఆలయం దివ్య విమాన గోపురం బంగారుపనులు పూర్తయ్యాయని, ఇందుకోసం 65 కిలోల 85 గ్రాముల బంగారాన్ని ఉపయోగించామని, ఈనెల19 నుండి 23 వరకు ఉత్సవ మహోత్సవం నిర్వహిస్తునట్టు ఈఓ భాస్కర్‌రావు వెల్లడించారు. శనివారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఐదు రోజులు యజ్ఞయాగాలు జరుగుతాయన్నారు.23న 11.55 నిమిషాలకు స్వామివారి గోపురానికి సంప్రోక్షణ చేపడతామన్నారు. దీనికి సంబంధించిన 65 కేజీలు 85 గ్రాములు బంగారం ఉపయోగించామని వెల్లడించారు.విరాళాల ద్వారా 10 కేజీల 20 గ్రాములు, దేవస్థానం గోల్డ్‌బ్రాండ్స్ విత్‌డ్రా ద్వారా 3 కేజీలు 120 గ్రాములు, హుండీ ద్వారా వచ్చిన మిశ్రమబంగారం 12కేజీల 700గ్రాములు వెండిని,బంగారం మార్చడం ద్వారా 8 కేజీల 62 గ్రాములు,30 కేజీల 51గ్రాముల బంగారాన్ని కొనుగోలు చేశామన్నారు. 65 కేజీల బంగారాన్ని ఉపయోగించమని వెల్లడించారు.10763 స్క్వేర్ ఫీట్స్ గోపురంకు స్క్వేర్‌ఫీట్స్‌కు 6 గ్రాముల బంగారం ఉపయోగించామని, 50 ఏండ్లు మన్నిక ఉంటుందన్నారు. ఐదంతస్తుల గోపురం పంచతల గోపురం 50.6 5 అడుగుల ఎత్తులో ఉంటుందని, ఇది దేశంలోనే అతి పెద్ద గోపురమని వివరించారు.రాగి కళాశాలలను కూడా బంగారు తాపడం చేస్తున్నామని తెలిపారు.ఎలక్షన్ కోడ్ సంబంధించి అతిథులకు పర్మిషన్ ఇవ్వాల్సిందిగా ప్రభుత్వం లేఖ రాసిందన్నారు. శ్రీ శ్రీ పరమానంద స్వామి మధురకవి వానమాములే రాముని స్వామి పరిరక్షణలోనే ఐదు రోజుల కార్యక్రమం ఉంటుందన్నారు. సామాన్యభక్తులకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.తెలంగాణలోనే బంగారుతాపడం ఉన్న మొదటి దేవస్థానం యాదగిరిగుట్ట మాత్రమేనని తెలిపారు.సామాన్య భక్తులకు అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. లక్ష మందికి పులిహోర ఉచిత వితరణ చేస్తున్నామన్నారు.ఐదు రోజులు రెండు వేల మందికి అన్నదానం చేస్తామని చెప్పారు. ప్రత్యక్షంగా చూడలేని వారికి ఎల్‌సీడీలు ఏర్పాటు చేస్తామన్నారు. నిరీక్షమైన ప్రణాళిక ప్రకారం అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తామన్నారు.సంప్రోక్షణ రోజు బ్రేక్ దర్శనం ఉండదని భక్తులు గమనించాలని కోరారు.



గ్రామీణ వ్యవసాయంపై భాగస్వామ్య కార్యక్రమం

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి జిల్లాలోని చందుపట్ల, మోటకొండూర్, రాజాపేట గ్రామాల్లో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఏరువాక కేంద్రం, భువనగిరి ఆధ్వర్యంలో వ్యవసాయ కళాశాల, రాజేంద్ర నగర్ విద్యార్థినుల వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా గ్రామీణ వ్యవసాయంపై భాగస్వామ్య విశ్లేషనాత్మక కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో గల సహజ వనరులు- వాటి వినియోగం, మౌలిక సదుపాయాలు, పంటలు, పరిస్థితులు, సమస్యలు - సాధ్యమైన పరిష్కారాలు, అవసరాలు, మొదలగు అంశాలను గ్రామస్తుల, రైతుల, అధికారుల భాగస్వామ్యంతో తెలుసుకొని గ్రామ సామాజిక పటం, చపాతీ పటం, సమస్యల పరిష్కార చెట్టు, కాలక్రమం, ప్రధాన్యత ర్యాంకింగ్, కాలానుగుణ విశ్లేషణ పటాల ద్వార వ్యవసాయ కళాశాల విద్యార్థినులు- చందుపట్ల నుండి మానస, కావ్య శ్రీ, మానస రెడ్డి, స్నేహబీ మోటకొండూర్ నుండి శ్రీజా, కీర్తి, గీతాంజలి,చైతన్య, హారికబీ రాజాపేట నుండి స్ఫూర్తి, స్రవంతి, నిశిత, నజరానా వివరించారు. గ్రామాల్లో ఇప్పటివరకు జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను, జరగాల్సిన కార్యక్రమాలను వివరించారు.సంపద ర్యాంకింగ్ ద్వారా ఊరిలో పెద్ద రైతుల, చిన్న రైతుల మరియు సన్నకారు రైతుల శాతాన్ని గుర్తించారు.చపాతి పటం ద్వారా ఊరిలో ఉన్న పాఠశాల, గ్రామపంచాయతీ, బ్యాంకు, ఆసుపత్రి మొదలైనవి ఎంత ప్రాముఖ్యమో మరియు ఎంత దూరంలో ఉన్నాయో తెలియపరిచారు. వృత్త రూపం ద్వారా ఊరిలో ఉన్న వివిధ నేల రకాలైన రేగడి, ఎర్ర చల్కా, దుబ్బ మరియు చౌడు భూముల శాతాన్ని సూచించారు. కాలక్రమంగా స్వాతంత్ర్యం తర్వాత ఊరిలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలన్నీ సంవత్సరాల వారిగా వరుసగా రాసి ప్రదర్శించారు.ఈ కార్యక్రమాంతరం, చందుపట్ల గ్రామ వ్యవసాయ విద్యార్థినులు వరిలో అధికదిగుబడికి పాటించాల్సిన మెళకువలను రైతులకు, గ్రామస్తులకు శిక్షణా కార్యక్రమం ద్వారా వివరించారు.ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డా. బి.అనిల్‌కుమార్, శాస్త్రవేత్త మధుశేఖర్, గ్రామ అభ్యుదయ రైతులు -సిద్ధారెడ్డి, కృష్ణారెడ్డి, వెంకటరెడ్డి, వెంకటమ్మ, కంచి మల్లయ్య, ఆడెపు శ్రీశైలం మొదలగు వారు పాల్గొన్నారు.



తెలంగాణ ఎకనామిక్, స్టాటిస్టిక్స్ సెల్ ఆర్డినేట్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా వినోద్

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

తెలంగాణ ఎకనామిక్, స్టాటిస్టిక్స్ సెల్ ఆర్డినేట్స్ అసోసియేషన్ ఎన్నికలు టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు ధరణికోట భగత్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ ఎన్నికల్లో అధ్యక్షుడిగా వడ్డేపల్లి వినోద్‌కుమార్, సెక్రెటరీగా జయంత్, ఉపాధ్యక్షుడిగా గుణగంటి వెంకటేష్, జాయింట్ సెక్రటరీ కృష్ణ, కోశాధికారిగా సంతోష్‌కుమార్, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా శ్రీను, పబ్లిసిటీ సెక్రెటరీగా శ్రావణి, ఈసీ సభ్యులుగా శారద, భబితలను ఎన్నుకున్నారు. అనంతరం వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. సన్మానించిన వారిలో జేఏసీ చైర్మెన్ జగన్మోహన్‌ప్రసాద్, కార్యదర్శి మరియు కోశాధికారి శ్రీకాంత్, టీజీఓఎస్ కోశాధికారి ఉపేందర్‌రెడ్డి ఉన్నారు.



భాస్కర్‌కు ఘననివాళి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు ప్రముఖ వైద్యుడు డాక్టర్ ప్రభాకర్ సోదరుడు భాస్కర్ అనారోగ్యంతో మృతి చెందగా శనివారం సీఎస్ఐ పాస్టర్ రత్నాకర్, గుండ్లగూడెం మాజీసర్పంచ్ జూకంటిపౌల్ పూల మాలలేసి నివాళులర్పించారు. కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలియజేశారు.నివాళులర్పించిన వారిలో కరుణాకర్, అదృష్టరావు,జూకంటి రవి ప్రకాష్ ఉన్నారు.

నూతనవధూవరులను ఆశీర్వదించిన సీపీఐ(ఎం) నాయకులు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు మోరిగాడి అశోక్ కుమారుడు వివేక్ వివాహమహోత్సవం భువనగిరి మండలం హనుమపురంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు.సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు,జిల్లా నాయకులు మద్దెల రాజయ్య, ఇక్బాల్, సింగల్ విండో మాజీ చైర్మెన్ మొరిగాడిచంద్రశేఖర్ హాజరై నూతన వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించారు. వివాహ మహోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన వధూవరులను ఆశీర్వదించిన వారిలో ఐఎన్‌టీయూసీ జిల్లా నాయకులు ఆలేటిఅనిల్, మోరిగాడి రమేష్,ఘనగాని మల్లేశం, చెన్నరాజేష్, మోడిగారి కిష్టయ్య తదితరులు ఉన్నారు.



ప్రజల మనిషి బొమ్మగాని ధర్మభిక్షం

- సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు

నవతెలంగాణ-భువనగిరి

తమ జీవితాన్ని ప్రజల హక్కుల కోసం స్వేచ్ఛ, స్వాతంత్ర్యం కోసం పోరాడిన ప్రజల మనిషి బొమ్మగాని ధర్మభిక్షం అని సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు కొనియాడారు. శనివారం భువనగిరి పట్టణం అంబేద్కర్ విగ్రహం ముందు తెలంగాణ సాయుధ రైతాంగ విప్లవ పోరాటయోధులు,మాజీ ఎంపీ ధర్మభిక్షం 13వ జయంతిని ఆ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్, ఎస్సీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు సురుపంగా శివలింగం, లంబాడీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు భాస్కంనాయక్, సీపీఐ భువనగిరి పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, మండల సహాయ కార్యదర్శి ఉడుత రాఘవులు ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వస్తూపుల అభిలాష్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దాసరి లక్ష్మయ్య, నాయకులు చింతల పెంటయ్య, బద్దం వెంకటరెడ్డి, గుజ్జ సత్యనారాయణ, జోగు అంజనేయులు, సంతోష్ పాల్గొన్నారు.

రామన్నపేట: పట్టణంలోని సుభాష్ సెంటర్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నాయకులు ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు భావండ్లపల్లి బాలరాజు,ఆ సంఘం మండలనాయకులు ఎర్రకాటమయ్య, వీరమల్లవెంకటయ్య, బాలగోని నర్సింహ,మత్స్యకార్మిక సంఘం అధ్యక్షుడు కందులహనుమంతు, గోపగోనిమీనయ్య, బావండ్లపల్లి సత్యం, ఆకిటిస్వామి, గుండాలమురళి, సుర్విఎంకటయ్య, పొట్లచెరువు శంకరయ్య పాల్గొన్నారు.

తుర్కపల్లి :మండలకేంద్రం ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కేజీకేఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొక్కొండ లింగయ్యగౌడ్ మాట్లాడుతూ,గౌడ సంఘం నాయకులు పాముల కృష్ణగౌడ్, ఎరుకల స్వామిగౌడ్, పల్లె నరేష్‌గౌడ్, కొండం బాలయ్యగౌడ్ పాల్గొన్నారు.

చౌటుప్పల్: చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో ఆ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ఎంపీ బొమ్మగాని ధర్మభిక్షం 103వ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం ఆ పార్టీ మండలకార్యదర్శి పల్లె శేఖర్‌రెడ్డి మాట్లాడారు. భూమి, భుక్తి, విముక్తి కోసం నైజాం నవాబును ఎదురించి తెలంగాణను విముక్తి చేయడంలో ధర్మభిక్షం పాత్రం మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మున్సిపల్ కార్యదర్శి పగిళ్ల మోహన్‌రెడ్డి, ఉడుత రామలింగం, నీళ్ల భిక్షపతి, కొండూరు వెంకటేష్, బద్దుల సుధాకర్, టంగుటూరి రాములు పాల్గొన్నారు.

భువనగిరి: స్థానిక కిరణ్ దాసు గోపి మెమోరియల్ ట్రస్ట్ భవనంలో ధర్మ భిక్షం 103 వ జయంతి పురస్కరించుకొని కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం మండలనాయకులు పాండాల మైసయ్యగౌడ్, కార్మికులు పాల్గొన్నారు.

ఆత్మకూరుఎం : బడుగు బలహీన వర్గాల, గౌడ కులస్తుల అభివృద్ధి కోసం పాటుపడిన మాజీ ఎంపీ బొమ్మగాని ధర్మభిక్షం ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని గౌడ సంఘం రాష్ట్ర నాయకులు బీసు చందర్‌గౌడ్, మోత్కూర్ మార్కెట్ కమిటీ చైర్మెన్ ఏనుతల ప్రమీల అన్నారు. మండలకేంద్రంలోని గౌడ సంఘం కార్యాలయంలో ధర్మభిక్షం చిత్రపటానికి గౌడ సంఘం నాయకులు, కూరెళ్ళ గ్రామంలో సీపీఐ ఆధ్వర్యంలో ధర్మభిక్షం విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గౌడసంఘం అధ్యక్షులు పంజాల నరసయ్య కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షులు రంగ సత్యనారాయణ, సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు, పార్టీ మండల కార్యదర్శి మారపాక వెంకటేశ్వర్లు ,ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కూరెళ్ళ రమేష్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గడ్డం దశరథ,నాయకులు నాతి రాజు, ముద్దసాని సిద్దులు, బత్తిని ఉప్పలయ్య, గుర్రం రాజమణి, పాశం వినోద, సూదగాని మల్లేశం, ఎండి నహీం, స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఆలేరుటౌన్: అమరవీరుల స్ఫూర్తితో కల్లుగీత కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటం కొనసాగిస్తామని కల్లుగీత కార్మికసంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు దూపటి వెంకటేష్ అన్నారు. ఆలేరు మండలకేంద్రంలో మాజీ ఎంపీ ధర్మ భిక్షం జయంతి సందర్భంగా పురస్కరించుకొని చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా నాయకులు కోరుకోప్పుల కిష్టయ్య, నల్లమాస తులసయ్య, రైతు సంఘం నాయకులు పిక్కగణేశ్, బహుజన నాయకులు తుంగ కుమార్, కల్లుగీత కార్మిక సంఘం నాయకులు దూపటి లింగయ్య, ఆరె బాలరాజు, సూధగాని రాజయ్య, గ్యార భాస్కర్, రాజయ్య, సత్తయ్య సోమయ్య, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.



భువనగిరిలో..

ఆలయ అభివృద్ధికి నా వంతు సహాయం చేస్తా

- డాక్టర్ రాజ్‌కుమార్

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలోని నమాత్‌పల్లి గ్రామంలో గల శ్రీ పూర్ణగిరి లక్ష్మీనరసింహ స్వామి వారి దర్శనానికి కుటుంబసమేతంగా విచ్చేసిన డాక్టర్ రాజ్ కుమార్ (ఆర్‌కే హాస్పటల్, భువనగిరి) వారి కుమారుని జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అభివృద్ధిలో భాగంగా ఆలయానికి అవసరమైన ఫాన్స్ కానీ లైట్స్‌ను తనవంతు సహాయంగా అందిస్తానని తెలిపారు. అనంతరం ఆలయచైర్మెన్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మెన్ రావి సురేందర్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, ప్రధానార్చకులు, భక్తులు పాల్గొన్నారు.



యాదవులకాలనీలో మంచినీటి సమస్యను పరిష్కరించండి

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి మున్సిపల్ 8వ వార్డు లందగుట్ట యాదవులకాలనీలో నీటి సమస్యపై మున్సిపల్ మాజీ చైర్మెన్ బర్రె జహంగీర్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్, డివిజనల్ ఇంజనీర్ అధికారులను శనివారం కలిసి సమస్యను వివరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేండ్లు పాలించిన బీఆర్ఎస్ ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం వల్ల జిల్లా కేంద్రంలో ఉండి కూడా మంచి నీటిని మున్సిపల్ వారు సప్లై ఇవ్వకపోవడంవల్ల తాగునీటికి నోచుకోని ప్రజలు ఈ ఆధునిక సమాజంలో ఉండడం పాలకులు సిగ్గుపడాలన్నారు. ఇక్కడి ప్రజలు బోరు నీళ్లు, ట్యాంకర్లు, బావుల కాడ నీళ్లతో జీవనం కొనసాగిస్తున్నారని, మున్సిపల్ పాలకులు అధికారుల నిర్లక్ష్యం వల్ల సరైన ప్రణాళిక లేకపోవడం విచారకరమన్నారు. వేసవి కాలం ప్రారంభమవడం వల్ల ఉన్న ఒక్క బోరు కూడా నీటి ప్రవాహం తగ్గి అక్కడ నివాసమున్న జనాభాకు సరిపోకపోవడం వల్ల గతంలో మా పాలకవర్గంలో కృష్ణ మంచినీటి పైపులను వేసినప్పటికి గత పది సంవత్సరాల పాలకవర్గంలో పైప్‌లైన్‌ను అక్కడికి కనెక్షన్ ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా అధికారులు ఊరు చివర్లో ఉన్న కాలనీలకు గతంలో చేసిన మంచినీటి పైపులైన్లకు అవకాశం ఉన్న ప్రతీచోట కనెక్షన్స్ కలిపి మంచినీటి పునరుద్ధరణకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో కడారి పర్వతాలు,కడారి వీరేశం,మోహన్‌రెడ్డి,కడారి యాదమ్మ,కడారి విజయ, కడారిరూపమ్మ,కడారి లక్ష్మి,కడారి పద్మ,శాంతమ్మ పాల్గొన్నారు.



సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి జిల్లా కేంద్రం బంజారాహిల్స్‌కాలనీలో 31వ వార్డు మాజీ కౌన్సిలర్ బానోతు వెంకట్ నర్సింగ్‌నాయక్ ఆధ్వర్యంలో సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి కార్యక్రమాన్ని బంజారా సంప్రదాయం ప్రకారం భోగ్ బండార్ చేసి సేవాలాల్ మహారాజు చిత్రపటానికి పూలమాలలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ తుర్కపల్లి మండల అధ్యక్షులు చత్రు నాయక్, రిటైర్డ్ ఉద్యోగులు బానోతు జానయ్యనాయక్, సోమ్లానాయక్, పూజారి భీమా నాయక్, మున్సిపల్ మాజీ చైర్మెన్ బర్రె జహంగీర్, పీఎంసీ రాష్ట్ర కన్వీనర్ సురుపంగ శివలింగం, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఇటుకల దేవేందర్, గుగులోతు వెంకన్ననాయక్, హెడ్మాస్టర్ రవీందర్‌నాయక్, మలోత్ అప్పయ్యనాయక్, బిచ్యనాయక్, భాస్కర్‌నాయక్, నరేందర్‌నాయక్, సంతోష్‌నాయక్, బబ్లూనాయక్ పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి

నవతెలంగాణ-అడ్డగూడూరు

అడ్డగూడూరు మండలకేంద్రానికి చెందిన బైరెడ్డి దేవేంద్ర- అనంతరెడ్డి దంపతుల కుమార్తె అనిత - శ్రీనివాస్‌రెడ్డిల వివాహం మోత్కూర్ మండలం మీనాక్షి ఫంక్షన్‌హాలులో జరిగిన వివాహానికి బీఆర్ఎస్ మండలఅధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో అడ్డగూడూర్ మాజీ ఎంపీటీసీ పూలపల్లి జనార్దన్‌రెడ్డి, అడ్డగూడూరు ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షుడు బోయపల్లి కంట్లం, అడ్డగూడూరు గౌడసంఘం అధ్యక్షుడు పూజారిసైదులు, అడ్డగూడూరు మండలం షణ్ముఖ, వెలుగువిలేకరి నోముల ఉపేందర్, గంట నరేందర్‌రెడ్డి, సుభాష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ధర్నా పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలం టంగుటూరు గ్రామంలో శనివారం కట్టా నర్సింహారెడ్డి, ఇక్కిరి ధర్మన్న స్మారక స్థూపం,భవన్ ముందు సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 20 న హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద జరిగే ధర్నా పోస్టర్‌లను ఆవిష్కరిస్తున్న సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ,ప్రజాసంఘాల నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆర్.జనార్దన్, ఇక్కిరి సహదేవ్,ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్, పీవైఎల్ జిల్లా అధ్యక్షులు మారుజోడు సిద్దేశ్వర్,ప్రజాసంఘాల నాయకులు మారుజోడుకుమార్,ఆర్.ఉదయ్, కొమ్మిడి గోపాల్‌రెడ్డి, యెలగందుల సిద్దులు, కూకట్ల భిక్షపతి, మారుజోడు చంద్రయ్య,గోవింద్ పరమేశ్,ఎం.మాశయ్య,గోధుమ కొమురయ్య, కుర్రిమార్కండేయ, తమ్మడి రమేష్,మారుజోడు నర్సింహులు, కడకంచి సత్తయ్య,కర్రె స్వామి,కొమ్మిడి శ్రీకాంత్ రెడ్డి,కడకంచి రమేష్, కడకంచి బీరయ్య,గుండు నరేందర్ బాబు,దడిగ యాదగిరి, యెలగందుల వెంకటేష్, కె.శ్రీను, కొమ్మిడి నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎంజీయూ ఇంగ్లీష్ లాంగ్వేజ్ ట్రైనింగ్ సెంటర్ డైరెక్టర్ అరుణప్రియ

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం ఆంగ్ల విభాగం అధ్యాపకురాలు ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ కె అరుణ ప్రియను ఇంగ్లీష్ లాంగ్వేజ్ ట్రైనింగ్ సెంటర్ డైరెక్టర్‌గా నియమిస్తూ రిజిస్ట్రార్ ఆచార్య అలువాల రవి ఉత్తర్వులు జారీ చేశారు. ఏడాదిపాటు సేవలు అందించ నున్న అరుణప్రియ ఆంగ్లభాషలో నైపుణ్యాలు పెంపొందించేందుకు విద్యార్థులకు ప్రత్యేక తరగతుల నిర్వహణ చేపట్టనున్నారు.

సుప్రజ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఫ్రీహెల్త్ క్యాంపు

నవతెలంగాణ-రాజపేట

రాజపేట పట్టణకేంద్రంలో గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో శనివారం మెగా హెల్త్ క్యాంపును నిర్వహించచారు..సుప్రజ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సిగ విజయ్‌కుమార్‌గౌడ్ కార్పొరేట్ స్థాయి మెరుగైన వైద్యం అతి తక్కువలో మనందరికీ సుప్రజా హాస్పి ఈ ఫ్రీ హెల్త్ క్యాంప్ ని విజయవంతం చేసిన ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నాగవేణి , ఎస్సై అనిల్‌కుమార్, ఉన్నత పాఠశాల హెచ్‌ఎం జయంతి, కాంగ్రెస్ మండలఅధ్యక్షుడు మహేందర్‌గౌడ్, సుప్రజ హాస్పిటల్ డాక్టర్స్, నరేష్ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

కులగణన సర్వేకు టోల్ ఫ్రీ నెంబర్ 040-21111111ను సంప్రదించాలి

నవతెలంగాణ భువనగిరి కలెక్టరేట్

సామాజిక ఆర్థిక,విద్య , ఉపాధి,రాజకీయ, కులగణన సర్వేలో గతంలో సర్వే లో నమోదు చేసుకొనని వారు,తిరిగి నమోదు చేసుకొనుటకు టోల్‌ఫ్రీ నెంబర్ 040-21111111 నెంబర్‌ను సంప్రదించాలని ఎంపీడీవో శ్రీనివాస్ కోరారు. టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా పేరు నమోదు చేసుకుంటే వారి ఇంటికి వచ్చి సర్వే ఫారం పూర్తి చేయబడును.మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసి ఉన్న ప్రజాపాలన సేవా కేంద్రంలో ప్రత్యక్షంగా హాజరై వారి కుటుంబ సభ్యుల వివరాలు తీసుకొని సర్వే ఫారం నింపి అప్లోడ్ చేసుకోవాలని, ఆన్లైన్లో సామాజిక కులగణన సర్వే ఫారం డౌన్లోడ్ చేసుకొని పూర్తిస్థాయిలో ఫారం నింపిన దరఖాస్తులు ప్రజాపాలన సేవాకేంద్రం ఎంపీడీవో కార్యాలయంలో సమర్పించి అప్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. భువనగిరి మండలంలోని కుటుంబసభ్యులు, మిగిలి ఉన్న వారు దయచేసి ఈ అవకాశాన్ని వినియోగించుకొని 100 శాతం సర్వే పూర్తికి సహకరించాలని కోరారు.

ప్రతిభ కనబర్చిన శ్రీనివాస రామానుజన్ విద్యార్థులు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



సంత్ సేవాలాల్ మహారాజు 286వ జయంతి సందర్భంగా బంజారా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు క్రీడలు, వ్యాసరచన, ఉపన్యాస పోటీలను స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించారు.ఈ పోటీలలో భువనగిరి మండలం వడపర్తి గ్రామంలోని శ్రీనివాస రామానుజన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు పాటలు, ఉపన్యాసం, వ్యాసరచన విభాగాలలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచినట్లు ప్రిన్సిపాల్ శ్రీరాములు తెలిపారు. సీనియర్ బాలికలపాటల పోటీలలో మొదటి బహుమతి పిస్సం ధరణి, రెండవ బహుమతి, మేడపైన భావ్యశ్రీ ఉపన్యాస పోటీలలో మేడబోయిన భవ్య శ్రీ కి మొదటి బహుమతి, దిరావత్ ఆనందికి రెండవ బహుమతి భూక్యా దివ్యకి మూడవ బహుమతి సాధించినట్లు తెలిపారు. జూనియర్ పాటల విభాగంలో కింగ్‌సన్ మొదటి బహుమతిని సాధించారు.అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీరాములు, డైరెక్టర్ పి.రాజ్‌కుమార్, డి.శ్రీశైలం, ఉపాధ్యాయబృందం అభినందించారు.

సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-ఆత్మకూరు ఎం



ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమపథకాలు ప్రజలకు అందేలా ప్రజల్లోకి తీసుకువెళ్లి విస్తృతంగా ప్రచారం నిర్వహించి, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ విజయానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. శనివారం మండలకేంద్రంలోని జేఎఎస్ గార్డెన్‌లో కాంగ్రెస్ మండల నాయ కులతో ముఖాముఖి కార్యక్రమాలు నిర్వహించి, దిశానిర్దేశం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం బీసీలకు కాంగ్రెస్ రిజర్వేషన్ కల్పిస్తుందన్నారు. మండల స్థాయి నుంచి బూతు లెవల్ వరకు ప్రతి ఒక్కరు సమన్వయంగా, కలిసికట్టుగా పనిచేయాలన్నారు.పార్టీ బలోపేతం కోసం పనిచేసిన వారికే స్థానికసంస్థల్లో టికెట్లు, నామినేటెడ్ పదవులు పొందుతారని, ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని తెలిపారు.అసంపూర్తిగా ఉన్న బునాదిగాని కాల్వ పనుల మార్చి ఒకటిలేదారెండోవారం నుంచి పనులను ప్రారంభిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు అందంసంజీవరెడ్డి మండల అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, మోత్కూర్ మార్కెట్ కమిటీ చైర్మెన్ ఏనుతల ప్రమీల, పీఏసీఎస్ చైర్మెన్ జిల్లాల శేఖర్‌రెడ్డి,మాజీ ఎంపీపీ తండ మంగమ్మ, మాజీ సర్పంచులు జన్నాయి కోడె నగేష్, సబ్బురి వెంకటేశ్వర్లు,మాజీ ఉపసర్పంచ్ దొంతరబోయిన నవ్య భాస్కర్, పీఏసీఎస్ డైరెక్టర్లు నోముల వెంకటరెడ్డి, తండ నరసింహ, మండల నాయకులు ముద్దసాని సిద్ధులు, కందడి అనంతరెడ్డి, బత్తిని ఉప్పలయ్య దిగోజు నరసింహాచారి, మామిడి మోహన్‌రెడ్డి, పోతగాని మల్లేశం, పాశం వినోద, రంగ స్వప్న, భాస్కర్, మల్లారెడ్డి, మల్లేశం, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

డాక్టర్ వనం సావిత్రినాథ్ ఇకలేరు

నవతెలంగాణ-సూర్యాపేట



పట్టణానికి చెందిన ప్రముఖ సాహితీవేత్త, సామాజిక సేవకురాలు వనం సావిత్రినాథ్(74) ఇక లేరు. 'డాక్టర్ దాశరథి రంగాచార్య రచనల్లో జీవిత దృక్పథం 'సిద్ధాంత గ్రంథానికి ఉస్మానియా యూనివర్సిటీ నుండి నాటి ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్ సుర్జిత్ సింగ్ బర్నాల చేతుల మీదుగా ఆమె డాక్టరేట్ పట్టా పొందినారు. కాగా డాక్టర్ వనం సావిత్రి నాథ్ గతరాత్రి హైదరాబాద్‌లోని స్వగృహంలో కన్నుమూశారు. వారు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులుగా నాటి ముఖ్యమంత్రి వైయస్.రాజశేఖరరెడ్డి చేతులమీదుగా అవార్డు నందుకున్నారు. వీరు మంచి రచయిత్రి కూడా.. వీరు వ్రాసిన 'సుమహారం, కవితా వనం, మల్లెలు- మందారాలు, చైతన్య కిరణాలు, కవితా సంపుటిలు నాథశతకం (శతకం) ఉత్తరదేశ యాత్రలు- అనుభవాలు (యాత్రాస్మృతి) 'కరుణ' నవల ముద్రణకు నోచుకున్నాయి. భర్త యస్.శేషగిరినాద్ కూడా ప్రభుత్వ ఉపాధ్యాయులుగా పనిచేసి ఇటీవలే మరణించారు. వారి మృతి పట్ల తేజోప్రభ సంపాదకులు, సాహితీ మిత్రమండలి అధ్యక్షుడు దేవులపల్లి ప్రభాకరరావు, పట్టణ సాహితీవేత్తలు, పలువురు ప్రముఖులు సంతాపం తెలిపారు.

కేంద్ర బడ్జెట్‌ను సవరించాలి

- అర్హులైన వారందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలి
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్



కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాల ప్రజలకు వ్యతిరేకంగా ఉందని, వెంటనే బడ్జెట్ ను సవరించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి డిమాండ్ చేశారు. శనివారం హుజూర్ నగర్‌లో విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారాం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో వ్యవసాయ కూలీలకు, రైతులకు, కార్మికులకు, మహిళలకు,విద్యవైద్యం,ఉపాధి వంటి అనేక రంగాలకు నిరాశ జనకంగా కేటాయింపులు ఉన్నాయన్నారు. ఈ బడ్జెట్ కేవలం కార్పొరేటర్లకు అనుకూలమైన బడ్జెట్ అని విమర్శించారు. వెంటనే బడ్జెట్ సవరించి అన్ని రంగాలకు సరైన రీతిలో బడ్జెట్ కేటాయించకపోతే క్షేత్రస్థాయి నుండిప్రజా తిరుగుబాటు తప్పదన్నారు. రాష్ట్రంలో అర్హతఉన్న ప్రతి కుటుంబానికి ఇండ్లు, స్థలం ఇవ్వాలని,ప్రభుత్వం ఈ విషయంలో రాజకీయ జోక్యం చేసుకోరాదని ప్రతి పేదవాడికి ఇల్లు అందేలా చూడాలన్నారు. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో వేలాదిమందికి ఇండ్లు లేక చిన్న, చిన్న గదులలో రెండు, మూడు కుటుంబాలవారు కాపురాలుసాగిస్తూన్నారన్నారు. హుజూర్ న గర్ పట్టణంలో నాలుగు వేలకు పైగా ఇండ్లు లేని నిరుపేద కుటుంబాలు ఉన్నాయని వారందరికీ రామస్వామి గట్టు వద్ద నిర్మిస్తున్న ఇండ్లలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లుగా మార్చి ఇవ్వాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలలో పేర్కొన్న విధంగా అన్ని పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నాగారపు పాండు,జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి, దుగ్గి బ్రహ్మం, వట్టేపు సైదులు, ఐద్వా జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు తంగెళ్ల వెంకటచంద్ర,మద్దెల జ్యోతి, ఐద్వా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు ఇందిరాల త్రివేణి,పిండిగ, మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్,ఓంపాకుల మురళి,పాశం వెంకటనారాయణ, నర్సింగ్ లింగమ్మ,చిన్నం వీరమల్లు,దుగ్గి నాగమణి,పంగా వెంకటి, దుగ్గి సుమన్ తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలు కోసం చలోహైదరాబాద్

- ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్

నవతెలంగాణ-తుంగతుర్తి

ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రకటించిన ఆరు హామీలను అమలు చేయాలంటూ ఈనెల 20న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో గోడపత్రికలు ఆవిష్కరించి మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై 14 నెలలు పూర్తవుతున్నా ఇప్పటివరకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను, హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. వెంటనే ఇచ్చిన హామీల అమలుకై ఆరు గ్యారెంటీలను తక్షణం అమలు చేసే వరకు ప్రజా పోరాటాలను ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేబోయిన కిరణ్,అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర నాయకులు, తడకమల్ల సంజీవ్, రైతు-కూలి సంఘం మండల నాయకులు జలగం లక్ష్మయ్య, జి.రవీందర్, ఎం శ్రీను, జి. సోములు, ఎస్.కె యూసుఫ్, భిక్షం తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో ప్రజాపక్షం రిపోర్టర్ గౌస్ మృతి

- నివాళులర్పించిన ఎమ్మెల్యే, వివిధ పార్టీల నాయకులు

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట మండల కేంద్రానికి చెందిన ప్రజాపక్షం దినపత్రిక సీనియర్ రిపోర్టర్ ఎండి గౌస్ శనివారం గుండెపోటుతో మృతి చెందారు. ఆయనకు ముగ్గురు కూతుళ్లు, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఆయన కొంతకాలం మిర్యాలగూడలో విశాలాంధ్రలో దినపత్రికలో రిపోర్టర్ గా పనిచేసి అనంతరం 15 ఏండ్లుగా రామన్నపేట ప్రజాపక్షం విలేకరుగా పనిచేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కూడా ఆయన కీలకంగా పని చేశారు. గుండెపోటుతో ఆయన అకాలమరణం పొందడంతో సహచర విలేకర్లతో పాటు వివిధ పార్టీల నాయకులు, ఆయన స్నేహితులు ఒక్కసారిగా దిగ్భ్రాంతికి గురయ్యారు. వివిధ పార్టీల నాయకులు, రిపోర్టర్లు, ఆయన స్నేహితులు ఆయన భౌతికకాయాన్ని సందర్శించి, నివాళులర్పించారు.





నివాళులర్పించిన ఎమ్మెల్యే వేముల వీరేశం

ప్రజాపక్షం దినపత్రిక సీనియర్ రిపోర్టర్ ఎండి గౌస్ మృతి చెందడంతో స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం శనివారం గౌస్ భౌతికకాయాన్ని సందర్శించి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దైద రవీందర్, జిల్లా నాయకులు గంగుల వెంకటరాజారెడ్డి, జనుకల ప్రభాకర్, పట్టణ అధ్యక్షులు ఎండి జమీరోద్దీన్, నాయకులు జెల్ల వెంకటేష్, రామిణి రమేష్, ఎంపీ అక్రమ్, గుత్తా నర్సింహారెడ్డి, పెద్దగోని వెంకటేశం, కొమ్ము శేఖర్, కోట సుధాకర్ ఉన్నారు.అదేవిధంగా గౌస్ భౌతికకాయాన్ని సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు, మండల కార్యదర్శి ఊట్కూరునర్సింహ, శివరాత్రి సమ్మయ్య, ఎర్ర రమేష్, ఊట్కూరి భగవంతు, రచ్చ యాదగిరి, సీపీఐ(ఎం) జిల్లా నాయకులు మేక అశోక్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, నీల ఐలయ్య, కందుల హనుమంతు, గొరిగే సోములు, భావండ్లపల్లి బాలరాజు, కల్లూరి నగేష్, బోయిని ఆనంద్, టిడిపి నాయకులు ఫజల్ బేగ్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోచబోయిన మల్లేశం, మాజీ ఎంపీటీసీ సాల్వేరు అశోక్, బందెల రాములు, బద్దుల రమేష్, మిర్యాల మల్లేష్, బీజేపీమండలఅధ్యక్షుడు బండ మధుకర్‌రెడ్డి,దళిత మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగిలయ్య, నాయకులు కన్నెకంటి వెంకటేశ్వరాచారి, కట్కూరి భిక్షపతి, ఆంజనేయులు, యాదాసు లక్ష్మణ్, కునూరుసుధాకర్, మైనార్టీ నాయకులు మీర్జా బషీర్ బేగ్, మన్సూర్ అలీ, సాదత్‌అలీ, వహీద్, ఎస్కే చాంద్, సహచర విలేకరులు సందర్శించి, పూలమాలలేసి నివాళులర్పించారు.

ముగిసిన మజీద్ సరాయే మీరాలం కమిటీ

- మజీద్, షాపింగ్ కాంప్లెక్ స్వాధీనం

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ పట్టణంలోని మస్జిద్ సరాయే మీరాలం కమిటీ గడువు ముగిసిన తర్వాత రాష్ట్ర వక్ఫ్ బోర్డు ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ (ఓఎస్డి) టాస్క్ ఫోర్స్ మహమ్మద్ ఆరీఫ్ అలీ ఖాన్ పర్యవేక్షణలో నల్లగొండ జిల్లా వక్ఫ్ ఇన్స్పెక్టర్ అండ్ ఆడిటర్ ఎండి.మహిమూద్ నిర్వహణ బాధ్యతలు శనివారం చేపట్టారు. రాష్ట్ర వక్ఫ్ బోర్డు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఆదేశాలతో అధికారులు మిర్యాలగూడకు చేరుకుని ఆగస్టు 2024లో కమిటీ పదవీ కాలం ముగిసిన అధ్యక్షుడు ఎండి. మహమూద్ ఆలీకి ఫోన్ చేసి పిలిచిన రాక పోవడంతో పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించి బాధ్యతలు చేపట్టారు. మస్జిద్ గదులలో, దుకాణాలలో ఉన్న వారు అద్దె వక్ఫ్ ఇన్స్పెక్టర్ కు ఇవ్వాలని కోరారు. గత 36 సంవత్సరాలుగా ఒక్కరే అధ్యక్షుడిగా కొనసాగుతుండటంతో ప్రార్థనాలకు వచ్చే వారు స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, కలెక్టర్, సబ్ కలెక్టర్, బోర్డు చైర్మన్, సిఇఒకు ఫిర్యాదు చేయగా అధికారులు కదిలి వచ్చారు. కమిటీకి ఎన్నికల కోసం ప్రకటన జారీ చేస్తామని, పోటీ చేయాలనుకునే వారు ఏకగ్రీవంగా ఒక ప్యానెల్ సమర్పిస్తే వెంటనే ఆమోదం తెలిపే అవకాశం ఉందని రెండు, మూడు ప్యానెల్స్ వస్తే ఎన్నిక నిర్వహిస్తామని ఓఎస్డి పేర్కొన్నారు. మస్జిద్‌కు వచ్చే వారి ఓటర్ జాబితా సిద్ధం చేసి ఎన్నిక నిర్వహిస్తామని తెలిపారు.

గీత కార్మికుడి మృతి

నవతెలంగాణ-రాజపేట: రాజపేట మండలం నెమిలే గ్రామానికి చెందిన గీత కార్మికుడు పాలసిద్దులు వృత్తిలో భాగంగా శనివారం మధ్యాహ్నం తాటి చెట్టు ఎక్కి కల్లు గీస్తుండగా ప్రమాద వశాత్తు మోకుజారి తాటిచెట్టుపై నుండి కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు.వారి మృతికి కల్లుగీత కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ సంతాపం తెలిపింది.వారి కుటుంబానికి ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా మంజూరు చేయాలని ఎక్సైజ్ అధికారులను కోరారు.

మహిళా ముఠా పట్టివేత

- బంగారం నగదు స్వాధీనం
- సినిమా ఫక్కీలో చోరీలు
- రాచకొండ డీసీపీ రాజేశ్‌చంద్ర

నవతెలంగాణ-భువనగిరి

రద్దీ ప్రదేశాల్లో ఉన్న వారే ఆ మహిళల టార్గెట్.... ఆదమరిస్తే అంతే సంగతులు... అంత దొచేస్తారు.. సినిమా ఫక్కీలో చోరీలు....... రద్దీగా ఉండే ప్రదేశాలలో బస్టాండ్, బ్యాంక్ ల వద్ద పర్స్, బ్యాగ్‌లను దొంగతనం చేస్తున్న అంతర్రాష్ట్ర మహిళా ముఠాను రాచకొండ కమిషనరేట్ పరిధిలోని భువనగిరి టౌన్ పీఎస్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలను యాదాద్రి భువనగిరి జోన్ డీసీపీ రాజేష్‌చంద్ర శనివారం భువనగిరిలో వెల్లడించారు.ఈనెల 11న భువనగిరి బస్టాండులో బస్సు కోసం వేచి చూస్తున్నా ఒక ప్రయాణికురాలి బ్యాగును గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారు. వెంటనే గమనించిన మహిళ పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిందన్నారు. ఈ ఫిర్యాదు మేరకు భువనగిరి టౌన్ పోలీసులు రంగంలోకి దిగి సీసీ కెమెరాలు, అనుమానస్పద వ్యక్తులను ఆధారంగా చేసుకొని విచారణ ప్రారంభించారు. ఈ మేరకు శుక్రవారం మధ్యాహ్నం భువనగిరి బస్టాండులో విశ్వసనీయ సమాచారం మేరకు భువనగిరి బస్టాండ్ వద్ద అనుమానాస్పదంగా ఉన్న ముగ్గురు మహిళలను అదుపులోకి తీసుకున్నారు. వీరిని విజయవాడ జిల్లా రామవరపుపాడుకు చెందిన గన్నికోట దుర్గ, నక్కమంగ, వెస్ట్ గోదావరి జిల్లా చింతలకోటిగరువుకు చెందిన గండికోట లక్ష్మీలుగా గుర్తించారు.వీరిని విచారణ చేయడంతో నేరానికి పాల్పడినట్లు ఒప్పుకున్నట్లు డీసీపీ వెల్లడించారు. వారి వద్ద నుండి రూ.3,40,000 విలువ గల (బంగారు ఆభరణాలు, నగదు) స్వాధీనం చేసుకున్నారు. వీరితో పాటు నక్క మోహన్ పరారీలో ఉన్నాడు.నిందితులు గతంలో రెండు తెలుగు రాష్ట్రాల్లో అనేక చోట్ల ఇదే తరహా నేరాలకు పాల్పడ్డారు.

నేరం చేసే విధానం....

ఈ నలుగురు వ్యక్తులు రద్దీగా ఉండే ప్రదేశాలలో అనగా బస్టాండ్, బ్యాంక్లు, రైతు బజార్ ల వద్ద చిన్న పిల్లలను వెంట తీసుకొని దొంగతనం చేస్తే ఎవరికి అనుమానం రాదనే ఉద్దేశంతో ఈ నెల 10న తొర్రురు ఎస్బీఐ బ్యాంకు వద్ద ఒక మహిళ కవర్‌లో డబ్బులు పెట్టుకొని బ్యాంకులోకి వెళ్తున్న క్రమంలో ఎవరికీ కనపడకుండా అడ్డుగా ఉండి ఆమె నుంచి రూ. 40 వేలు దొంగతనం చేశారు. అదే తరహాలో 11న భువనగిరి బస్ స్టాండ్ లో ప్లాట్ ఫారం వద్ద ఒక మహిళ తన పిల్లలతో కలిసి ఉండగా, ఆమె పర్స్ ని బట్టల బ్యాగ్ నుండి 5 తులాల బంగారు ఆభరణాలు రూ. 5 వేల నగదు దొంగలించారు. 13న కోరుట్ల బస్టాండ్ లో ఒక మహిళ బట్టల బ్యాగు పట్టుకొని బస్సు ఎక్కుతుంటే, పక్కన నిలబడి ఎవరికీ కనపడకుండా అడ్డుండి ఆమె వద్ద నుండి 3 తులాల బంగారు ఆభరణాలు దొంగలించి యోహన్ కారులో పరారయ్యారు.14న నలుగురు వ్యక్తులు నలుగురు వ్యక్తులు భువనగిరిలో దొంగతనం చేద్దామని కారులో వచ్చారు. కారును యోహన్ బస్టాండ్ బయట నల్గొండ వైపు వెళ్ళే రోడ్డు పక్కన ఆపుకొని ఉండగా నలుగుర్ని అదుపులోకి తీసుకున్నారు. క్రమంలో యోహన్ పారిపోయాడు.

గతంలో రెండు రాష్ట్రాల్లో.....



గతంలో ఈ నిందితులపై విశాఖపట్నం, గుంటూరు, విజయవాడ, క్రిష్ణ, తూర్పుగోదావరి, కడప, ప్రకాశం, తిరుపతి, మహబూబాబాద్, జగిత్యాల, గాజువాక జిల్లాలో దొంగతనాలు చేసి జైలుకు వెళ్లారు.2024 ఆగస్టు నెలలో తిరుమల టౌన్ పీఎస్ లలో పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనాలు చేసి తిరుపతి జైలుకు వెళ్లి జైలు నుంచి (2025) జనవరి నెల మొదటివారంలో బయటకు వచ్చి తిరిగి మళ్లి దొంగతనాలకు పాల్పడుతున్న పాత నిందితులను పట్టుబడ్డారు. వీరి వద్ద నుంచి భువనగిరి టౌన్ పీఎస్ కు సంబంధించి 4.2 తులాల బంగారు తాడు, 4 గ్రాముల వంకు, 4 గ్రాముల గోల్డ్ రింగ్ ను, కోరుట్ల పీఎస్ పరిధిలో తులంన్నర చైన్, అర్ధతుల చైన్, ఆరు గ్రాముల చెవి దిద్దులు, 0.8 గ్రాముల లాకెట్, తొర్రూరు పీఎస్‌కు సంబంధించి రూ. 20 వేలు, గాజువాకకు సంబంధించి 4 తులాల గోల్డ్ చైన్‌ను రికవరీ చేసినట్లు డీసీపీ వెల్లడించారు. కేసులో భువనగిరి ఏసీపీ రాహుల్‌రెడ్డి ఆధ్వర్యంలో చాకచక్యంగా వ్యవహరించిన పట్టణ ఇన్‌స్పెక్టర్ సురేష్‌కుమార్, ఎస్ఐ కుమార స్వామి, సిబ్బందిని అభినందించారు. ఈ సమావేశంలో పట్టణ పీసీలు రమేష్, కొండారెడ్డిలు పాల్గొన్నారు.

పెద్దగట్టుకు ఊరేగింపుగా మకర తోరణం తరలింపు

నవతెలంగాణ-చివ్వెంల

నేటి నుంచి ఐదు రోజులపాటు జరగనున్న పెద్దగట్టు లింగమంతుల స్వామి జాతర మహోత్సవానికి శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని గొల్ల బజార్ నుంచి స్వామివారి మకర తోరణం భారీ ఊరేగింపుతో డప్పుల మోతల నడుమ పెద్దగట్టుకు తరలి వెళ్లింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మెన్ పటేల్ రమేష్ రెడ్డి, రాజ్యసభ మాజీసభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేనారెడ్డిలు హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రెండో అతిపెద్ద జాతర ఐదు రోజుల పాటు పెద్ద ఎత్తున జరిగే పెద్దగట్టు జాతరను ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని అన్నారు. పెద్దగట్టు లింగమంతుల స్వామి ఆశీర్వాదాలు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, కోడి శివ యాదవ్, హరీష్ యాదవ్, బత్తుల సాయి, వల్లపు రఘువీర్ యాదవ్, కోడి కృష్ణ, అన్నమయ్య రాము, నలమాధ సైదులు, చెరుకు రాము, సాయి, యేష బోయిన చందు, కోడి రాజేష్, అఖిల్, కోడి పెద్ద సైదులు,కోడి సత్యనారాయణ, వల్లపు కిషోర్, ఏశబోయిన మల్లేష్, చిన్న మల్లయ్య, చిన్న లింగయ్య, వల్లపు మహేష్ తదితరులు ఉన్నారు.






ఆటో కార్మికులకు ఏడాదికి రూ.12 వేలివ్వాలి

నవతెలంగాణ-సూర్యాపేట

2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఆటో కార్మికులకు ఇస్తామన్న రూ.12 వేలు చెల్లించి రాష్ట్ర ప్రభుత్వం మాట నిలబెట్టుకోవాలని తెలంగాణ పబ్లిక్ అండ్ ప్రయివేట్ రోడ్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి యం. రాంబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆటో రాష్ట్ర జెఏసి పిలుపు మేరకు శనివారం స్థానిక పాత బస్ బస్టాండ్ వద్ద కార్మికులు నిర్వహించిన ధర్నా, నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. నేడు రాష్ట్ర ప్రభుత్వం గత ప్రభుత్వ విధానాలనే అమలు చేస్తుందని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఆటో కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని, తాము గెలిస్తే కార్మికులకు సంవత్సరానికి పన్నెండు వేలు చెల్లిస్తామని చెప్పి సంవత్సరం గడచినా పాలకులలో స్పందన కరువైందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు యస్. యాదగిరి, జిల్లా నాయకులు వి. ఎర్రన్న, యన్ లింగయ్య, బి ఆర్ టి యు నాయకులు రాజు,విష్ణు, అంజిమల్ల రవి, విరబోయిన బుచ్చయ్య, కలెంచర్ల నవీన్, జి. సతీష్, పి. సైదులు, బి. సతీష్, యేసు, లక్ష్మయ్య, గోపి పాల్గొన్నారు.

ఎస్సారెస్పీ కాలువల ద్వారా నీరందించాలని ధర్నా

నవతెలంగాణ-ఆత్మకూరు(ఎస్)



ఆత్మకూర్(ఎస్) మండలంలోని గ్రామాలలో వరి పంటలకు ఎస్సారెస్పీ కాలువ నీళ్ల అందించి రైతులను ఆదుకోవాలని అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం ఆర్ఐకి వినతి పత్రం ఇవ్వటం జరిగింది. ఈ ధర్నాలో ఐఎఫ్టియూ జిల్లా ఉపాధ్యక్షులు కునుకుంట్ల సైదులు, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు పోరండ్ల దశరథ పాల్గొని మాట్లాడారు. ఎస్సారెస్పీ ద్వారా సక్రమంగా నీరు అందక రైతులు సాగు చేసిన పంటలు ఎండిపోతున్నవి ఆరుగాలం కష్టపడి రైతులు పెట్టిన పెట్టుబడి రాక అప్పుల పాలయ్యే పరిస్థితి నెలకొన్నదన్నారు. వారబంధిలాగా విడుదల చేసే నీళ్ల కాలువ ముందు భాగాలకే అందుచున్నది నీరు విడుదల చేసిన రెండు నుండి మూడు రోజులుకు నీరు ఈ ప్రాంతానికి వస్తున్నది వచ్చిన నీరు ఎవరికివారు ఇష్టం వచ్చినట్లు వాడుకుంటున్నారన్నారు. ఆత్మకూరు మోతె చివరి ఆయకట్టు వరకు నీళ్ల ఇచ్చి రైతులను ఆదుకోవాలని ఎండిపోతున్న వరి పంటను కాపాడాలని ఓరి ఎండిపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని కాల్వపై లస్కర్లను నియమించి రైతులను ఆదుకోవాలని ఎస్సారెస్పీ కాలువ నీటిని చివరి ఆయకట్టు వరకు అందేటట్లు చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం డిమాండ్ చేస్తుందన్నారు. లేనియెడల ప్రజలను రైతన్నలను కలుపుకొని ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సబ్ డివిజన్ నాయకులు దేగల వెంకటకృష్ణ, పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు నల్గొండ నాగయ్య ఏఐకేఎంఎస్ నాయకులు గునుగంటి శీను, పగిడి ఎల్లయ్య భోగిని నాగయ్య, మొలకలపల్లి నాగయ్య, గురువయ్య, శీను, సామ వెంకట్ రెడ్డి ,దాసరి పరమేష్, మేకల వెంకన్న, సిలువేరు నరేష్, ఈదుల వీరయ్య ,అల్వార్ తదితరులు పాల్గొన్నారు.

5

నవతెలంగాణ

నల్లగొండ, సూర్యాపేట

యాదాద్రిభువనగిరి

ఆదివారం | ఫిబ్రవరి 16, 2025 | www.navatelangana.com

చౌటపల్లి నుండి మేళ్లచెరువు వెళ్లే రహదారి బాగు చేయాలి



నవతెలంగాణ-మఠంపల్లి

మండలంలోని చౌటపల్లి నుండి మేళ్లచెరువు వెళ్లే రహదారి పూర్తిగా గుంతల మయంగా మారిందని వెంటనే బాగు చేయాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు సింగారపు శ్రీను అన్నారు. ఈ విషయమై ఆయన శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 26 న మేళ్లచెరువులో శివరాత్రి సందర్భంగా మహాజాతర నాలుగు రోజులపాటు జరుగుతుందని, ఈ జాతరకు చుట్టుపక్కల గ్రామాల భక్తులు ఈ రహదారిపై జాతరకు వస్తారన్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి సైతం భక్తులు వాహనాలపై వస్తారని చౌటపల్లి చెరువు కట్ట వద్ద రహదారి వద్ద పెద్దపెద్ద ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నదని,వెంటనే రహదారి మరమ్మతులు చేసి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలకుండా చూడాలని కోరారు.

ఆటో కార్మికులకు రూ.12వేలు ఇవ్వాలి

- సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం



నవతెలంగాణ-మునగాల

రాష్ట్ర ప్రభుత్వంఎన్నికల హామీలో బాగంగా ఆటో కార్మికులకు ఇస్తా మన్న రూ.12వేలు వెంటనే ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం, సీపీఐ జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్ సీతారాం అన్నారు. శనివారం ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యం లో ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేసి వారి సమస్యలు పరిష్కరిం చాలన్నారు. మహిళ లకు ఉచిత ప్రయాణం సౌకర్యం కనిపించటం వల్ల ఆటో డ్రైవర్లు ఉపాధిని కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ ప్రెసిడెంట్ షేక్ జానీ మియా,కృష్ణ, నారాయణ, ఎం కరుణాకర్, శ్రీను, దానియేలు, శివ, రాంబాబు, లింగయ్య, గోపి, కరుణాకర్, సతీష్, లాల్, రఫీ, లింగ రాజు, వీరబాబు పాల్గొన్నారు.

విద్యా, వైద్యంపై ప్రత్యేక దృష్టి పెట్టిన కలెక్టర్

- విద్యార్థుల, గర్భిణీ స్త్రీల తలుపు తట్టే కార్యక్రమం
- సిబ్బంది హాజరు కాకుంటే కఠినచర్యలు
- ప్రభుత్వ పాఠశాల, హాస్టళ్ల విద్యార్థుల ఉత్తీర్ణతపై ప్రత్యేక దృష్టి
- హాస్టల్లో నిద్ర కార్యక్రమంకు మంచి స్పందన
- విద్యార్థులకు సహాయ సహకారాలు అందిస్తున్న వైనం
- వైద్య సిబ్బంది సకాలంలో హాజరు కావాలి
- ఆకస్మిక దాడులతో అధికారులు, ఉద్యోగులకు సూచనలు,సలహాలు
- ప్రజల మన్ననలు ప్రశంసలు పొందుతున్న కలెక్టర్ హనుమంతరావు

నవతెలంగాణ-భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ బాధ్యతలు నిర్వర్తిస్తూనే జిల్లాలో విద్యా వైద్య అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు. పదవ తరగతి విద్యార్థుల ఇండ్లకు వెళ్లి తలుపు తట్టే కార్యక్రమంతో పాటు గర్భిణీ స్త్రీల తలుపుతట్టే కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారు. ఉదయం8.55 నిముషాలకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మనోహర్‌కు ప్రత్యేకమైన గూగుల్ మీట్ ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. గూగుల్ మీట్ సందర్భంగా కలెక్టర్ అందులో పాల్గొని వైద్య అధికారులతో మాట్లాడుతూ సూచనలు చేస్తున్నారు. జిల్లా ఏరియాస్పత్రితో పాటు పీహెచ్‌సీలు, బస్తీ దవాఖానలు, సబ్ సెంటర్లలో పనిచేసే డాక్టర్లు సిబ్బంది సకాలంలో హాజరుకావాలని, లేకుంటే చర్యలు తీసుకోవాలని సూచనలు చేశారు.పలుమార్లు వీడియో కాన్ఫరెన్స్‌కి అకస్మాత్తుగా వచ్చి సూచనలు చేయడంతో వైద్యసిబ్బంది సకాలంలో ఆస్పత్రులకు వచ్చి వైద్య సేవలందిస్తున్నారు.ప్రభుత్వ దవాఖానలకు వచ్చే రోగుల సంఖ్య పెరిగింది.

17 నుండి గర్భిణుల ఇండ్లకు వెళ్లి తలుపు తట్టే కార్యక్రమం

ప్రభుత్వాస్పత్రిలో చేరడం, సాధారణ కాన్పులు అయ్యే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా వైద్య అధికారికి ఆదేశాలు జారీ చేశారు. ప్రతి గర్భిణీ ఇంటికి వెళ్లి కలుపుతట్టి వారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని వారికి సాధారణ ప్రసవం అయ్యే విధంగా వైద్యులు కృషి చేయాలని అందుకోసం జిల్లా స్థాయి అధికారులు, తహసీల్దార్లు, మండల అధికారులు, స్పెషల్ ఆఫీసర్లు ఈ కార్యక్రమంలో పాలు పంచుకునే విధంగా ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే వివిధ స్థాయి అధికారులు గురుకులాల బాట పట్టి గురుకులాల్లో అభివృద్ధి చేయడంతో పాటు రాత్రి నిద్ర చేస్తున్నారు. విద్యార్థులతో ఉంటూ వారికి పలు సూచనలు చేస్తున్నారు.అదే తరహాలో గర్భిణీ స్త్రీల ఇండ్లకు వెళ్లడానికి అధికారులు సన్నాహాలు చేసుకుంటున్నారు. జిల్లాలో ప్రభుత్వ వ్యవస్థ మెరుగుకై,



పదవ తరగతి విద్యార్థుల 100శాతం ఉత్తీర్ణతకై కలెక్టర్ హనుమంతరావు చేస్తున్న కృషితో ఆయన విద్యార్థుల, జిల్లా ప్రజల ప్రశంసలు అందుకుంటున్నారు.జిల్లాకు వచ్చిన మొదటినుంచే తనదైన శైలిలో ప్రభుత్వ హాస్టళ్లు, ఆస్పత్రులు, తహసీల్దార్ కార్యాలయాలు, అంగన్వాడీ సెంటర్లపై ఆకస్మిక చేస్తూ పాలనను గాడిలో పెడుతున్నారు. అక్కడక్కడ క్రమశిక్షణ తప్పిన ఉద్యోగులపై కఠినంగా వ్యవహరిస్తూ షోకాజ్ నోటీసులు ఇస్తూ ప్రభుత్వ వ్యవస్థ పై ప్రజలకు నమ్మకం కలిగేలా చేస్తున్నారు.

హాస్టల్‌లో నిద్ర చేసిన కలెక్టర్

హాస్టల్ లో నిద్ర కార్యక్రమంలో ఈ నెల 5న బుధవారం రాత్రి జిల్లాలోని నారాయణపుర్‌లో గల ఎస్సీ హాస్టల్లో రాత్రి నిద్ర చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఎలా చదువుతున్నారని, వారి క్షేమ సమాచారం తెలుసుకున్నారు.విద్యార్థులకు అందిస్తున్న భోజనం, రోజువారి దినచర్య గురించి కలెక్టర్ ఆరా తీశారు. హాస్టల్ పరిసరాలను, వంటశాలను, మరుగుదొడ్లను పరిశీలించారు. మంచిగా చదువుకుంటేనే మంచి భవిష్యత్తు ఉంటుందని, ఉన్నతస్థానాలను అధిరోహించవచ్చని విద్యార్థులకు కలెక్టర్ హితబోధ చేశారు.విద్యార్థులకు చదువు అందించడంతోపాటు వారి ఆరోగ్యం పట్ల కూడా శ్రద్ధగా ఉండాలన్నారు. తల్లిదండ్రులకు దూరంగా ఉంటూ చదువుతున్న నిరుపేద విద్యార్థులను మన బిడ్డలుగా భావించి వారిని మరింత జాగ్రత్తగా చూసుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని గుర్తించాలన్నారు.

విద్యార్థికి అండగా నిలిచిన కలెక్టర్

ఆర్థికసాయం, నిత్యావసరాలు అందజేత

ఈ నెల 6న గురువారం ఉదయం నారాయణపురం మండలంలోని కంకణలగూడెం గ్రామంలో పదో తరగతి విద్యార్థుల కోసం ఉదయం 5 గంటల సమయంలో తలుపు తట్టే కార్యక్రమంలో వేకప్ కాల్ చేసి విద్యార్థి ఇంటి డోర్ కొట్టి విద్యార్థిని నిద్రలేపి భరత్ చంద్రచారి అంటూ విద్యార్థిని పిలుచుకుంటూ విద్యార్థి ఇంటికి వెళ్లి అతని పరిస్థితి తెలుసుకున్నారు. విద్యార్థికి తన సొంత ఖర్చులతో పదవ తరగతి ఎగ్జామ్స్ వరకు ప్రతి నెల రూ. 5 వేల చొప్పున ఇస్తానని హామీ ఇచ్చారు. ఫిబ్రవరి నెల రూ 5వేలు విద్యార్థికి చదవడానికి ఒక చైర్, రైటింగ్ ప్యాడ్ అందజేశారు.భరత్ తనకి పోలీస్ ఆఫీసర్ కావాలని ఉందని కష్టపడి సాధిస్తానని కలెక్టర్ స్వయంగా ఇంటికి రావడం నమ్మలేక పోతున్నానని కలెక్టర్ సర్ రావడంతో తనలో ఆత్మ విశ్వాసం పెరిగిందని బాగా చదివి అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తానని తెలిపాడు.

ఆకస్మిక దాడులతో.....

జిల్లాలో ప్రభుత్వ కార్యాలయాలపై కలెక్టర్ ఆకస్మిక దాడులు చేస్తూ అధికారులు, ఉద్యోగుల బాధ్యతలను గుర్తు చేస్తూ కొంతమందికి నోటీసులు జారీ చేసి సక్రమ దారిలోకి తీసుకొస్తున్నారు. జనవరి 9న బొమ్మలరామారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం, ప్రైమరీ హెల్త్ సెంటర్ ఆకస్మికంగా తనిఖీ చేసి ప్రైమరీ సెంటర్ డాక్టర్ శ్రీ హర్ష, ల్యాబ్ టెక్నీషియన్ మమత, సుమతి విధులకు హాజరు కాకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ షోకాజ్ నోటీస్ జారీ చేశారు. జనవరి 15న ఆలేరు, రాజాపేట, యాదగిరిగుట్ట, మోటకొండూర్ మండలాల తహసీల్దార్ కార్యాలయాలు తనిఖీ చేసి రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్ల రికార్డులను తప్పులు దొర్లకుండా చూడాలన్నారు. 16న ఆత్మకూరు మండలంలోని రాయిపల్లి గ్రామంలో, మోత్కూర్ మండలంలోని ముసిపట్ల గ్రామంలో రైతు భరోసా, నూతన రేషన్ కార్డుల లబ్దిదారుల ఎంపిక సర్వేను పరిశీలించారు. 21న రాజాపేట మండలంలోని నెమిల గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి పిల్లలతో ఏబీసీడీలు చదివించారు.

గణితాన్ని బోధించిన కలెక్టర్.

రాజపేట మండలంలోని నమిల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జనవరి 21న ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థులకు మ్యాథ్స్ క్లాస్ చెప్పారు. పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని పాఠశాల ఉపాధ్యాయులకు ఆదేశాలు జారీచేశారు. భువనగిరి పట్టణంలోని సింగన్నగూడెంలోని ప్రభుత్వ గిరిజన బాలికల హాస్టల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి మెనూ ప్రకారం భోజనం పెట్టటం లేదని ఆగ్రహం వ్యక్తం చేసి వార్డెన్ విజయలక్ష్మి కి షోకాస్ నోటీస్ జారీ చేశారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. శుక్రవారం భూదాన్ పోచంపల్లి మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి హాజరు రిజిస్టర్‌ను పరిశీలించి టీఎస్ విలియమ్స్ ల్యాబ్ టెక్నీషియన్స్ (గ్రేడ్-2) విధులకు హాజరు కాకపోవడం పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ల్యాబ్ టెక్నిషన్స్ కు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఎంతమంది సిబ్బంది ఉన్నారని వివరాలు అడిగి తెలుసుకున్నారు. వైద్య అధికారులు సమయపాలన పాటించాలని, లేనిచో చర్యలు తప్పవని హెచ్చరించారు. మందుల కొరత లేకుండా చూడాలన్నారు.అత్యవసర విభాగం సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆదేశించారు.

రిజర్వాయర్‌లో కోళ్ల పట్ల అపోహలకు గురికావొద్దు

- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి



నవతెలంగాణ-దేవరకొండ

అక్కంపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లో మృతి చెందిన కోళ్లను వేసిన ఘటన పట్ల ప్రజలు ఎవరూ అపోహలకు గురికావద్దని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. పీఏపల్లి మండలం అక్కంపల్లి బ్యాలెన్స్ రిజర్వాయర్‌లో మృతి చెందిన కోళ్లు వేసిన సమస్య తమ దృష్టికి వచ్చిన వెంటనే ఇరిగేషన్, పోలీస్, రెవెన్యూ, వెటర్నరీ, జలమండలి ఆధ్వర్యంలో సమగ్ర విచారణ జరిపించేందుకు మల్టీ డిసిప్లీనరీ టీంను ఏర్పాటు చేయడం జరిగిందని, వీరితోపాటు, మూడవ పార్టీకి చెందిన లూసిడ్ కంపెనీకి నీటి శాంపిళ్లను పంపించడం జరిగిందని తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్, ఏఎస్పి, దేవరకొండ ఆర్‌డిఓ, జలమండలి, పోలీసు, రెవెన్యూ ఇరిగేషన్, వెటర్నరీ అధికారులతో కలసి అక్కంపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విలేకరులతో మాట్లాడుతూ అక్కంపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌కు 9 కిలోమీటర్ల దూరంలో ఉన్న లింకు కెనాల్‌లో చనిపోయిన కోళ్లను పడేసినట్లు తమ దృష్టికి వచ్చిందని, అయితే కోళ్ల మృత దేహాలు, మృత కణాలు అన్నీ కెనాల్ ఒడ్డుకు కొట్టుకువచ్చినట్లు ఆమె తెలిపారు.

9 కిలోమీటర్ల దూరంలో నివసిస్తున్న ఒక పౌల్ట్రీ ఫార్మ్ యజమాని చనిపోయిన 45 కోళ్లను లింకు కెనాల్లో పడేశారని, ఈ విషయం తెలుసుకున్న వెంటనే దేవరకొండ ఏఎస్పీ మౌనిక అతనిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపి, ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేశారని తెలిపారు. రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో పబ్లిక్ న్యూసెన్స్ కింద 133 సెక్షన్ ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇప్పటివరకు తమకందిన సమాచారం మేరకు నీటిలో ఎలాంటి కలుషితం కాలేదని, నీటి ప్రవాహంలో ఎలాంటి మృత కళేబరాలు లేవని, అయినప్పటికీ భూపాల్‌లోని ల్యాబ్‌కు కూడా నీటి శాంపిల్లను పంపిస్తున్నామని తెలిపారు. పది పదిహేను రోజులలో ఈ విషయాన్ని ప్రత్యేకంగా పర్యవేక్షిస్తామని తెలిపారు. జలమండలి తరపున ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశామని, శుక్రవారం నుండి డ్రోన్లను ఏర్పాటు చేసి పర్యవేక్షిస్తున్నామన్నారు. కెనాల్ రిజర్వాయర్, గేట్ ఏరియా, పంప్ ఏరియాలలో ఎలాంటి కోళ్ళ మృతదేహాలు కనిపించలేదని ఆమె తెలిపారు. ప్రజలు ఎవరూ అపోహాలకు గురి కావద్దని పునరుద్ఘాటించారు. అక్కంపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుండి 3 స్థాయిల్లో తాగునీటినీ ఫిల్టర్ చేసిన తర్వాత మాత్రమే వదలడం జరుగుతుందని, అలాగే ఫిల్టర్ చేసిన నీరు 20 రోజుల నిలువ ఉంటుందని, నీటి సరఫరా లో ఎలాంటి ఇబ్బంది లేదన్నారు. అక్కంపల్లి బాలెన్సింగ్ రిజర్వాయర్లో కోళ్ల మృతదేహాలు వేయడం దుస్సాహస చర్య అని, ఈ అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వంతో పాటు, జిల్లా యంత్రాంగం సీరియస్ గా తీసుకుంటుందని, అలాంటి వ్యక్తులని వదిలే ప్రసక్తి లేదని ఆమె తెలిపారు. ఎంతో మంది ప్రజలకు తాగునీరు అందించే నిర్మాణాలను కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. 10 రోజుల్లో చుట్టుపక్కలగ్రామాలలో పౌల్ట్రీ ఫామ్‌లు, బ్యాక్ యార్డ్ పౌల్ట్రీ లలో బతికున్న కోళ్లకు స్వాబ్ టెస్టుల తోపాటు వైరల్ కల్చర్ టెస్ట్ చేయిస్తున్నామని, ఇందుకోసం ప్రత్యేకించి వెటర్నరీ టీం ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. అనంతరం మల్లాపురం తండా సమీపంలో ఉన్న కోళ్ల ఫారం పరిశీలించారు. కలెక్టర్ వెంట దేవరకొండ ఏ ఎస్పి మౌనిక, దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి, ఇరిగేషన్ డి ఈ నాగయ్య, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ మహేందర్ రెడ్డి, హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ జలమండలి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సంత్ సేవాలాల్ మహారాజ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ జీవిత ఆశయాలను ప్రతి ఒక్కరు స్పూర్తిగా తీసుకోవాలని కలెక్టర్ హనుమంతరావు అన్నారు. శనివారం యాదగిరిగుట్ట మండలం మల్లాపురంలో శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి సందర్భంగా దేవనాకులమర్రి వద్ద జయంతి నిర్వహించారు.ముందుగా సంత్ సేవాలాల్ చిత్రపటానికి కలెక్టర్, బంజారా ఉత్సవ కమిటీ నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ శ్రీ సద్గురు సంతా సేవాలాల్ మహారాజ్ ఆశయాలను సాధించాలని, తన జీవిత చరిత్రను అందరూ చదివే విధంగా అవగాహన కల్పించాలన్నారు.ముఖ్యంగా ఆర్థికంగా ఎదగాలంటే ఎటువంటి చెడు వ్యసనాలకు గురికాకుండా మంచి మార్గంలో నడవాలన్నారు. సంత్ సేవాలాల్ బంజారా వారి కొరకే కాకుండా యావత్ జాతికి మార్గదర్శమన్నారు. బంజారాల కోరిక మేరకు భవన నిర్మాణం కొరకు అనువైన స్థలాన్ని పరిశీలించాలని తహసీల్దార్‌కు సూచించారు.తదుపరి పైస్థాయి అధికారులతో మాట్లాడి బంజారాభవన నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో భువనగిరి రెవెన్యూ డివిజనల్అధికారి కృష్ణారెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, అధికారులు, బంజారా ఉత్సవ కమిటీ పాల్గొన్నారు.

డ్రగ్స్, సైబర్ నేరాలపై అవగాహనా సదస్సు

నవ తెలంగాణ-చింతలపాలెం

ఎస్పీ ఆదేశాల మేరకు దొండపాడు గ్రామంలోని జువారి సిమెంట్ వారి డిఏవి శ్రీ విష్ణు విద్యానికేతన్ పాఠశాలలో సైబర్ నేరాలు, గంజాయి, డ్రగ్స్ మత్తుమందులపై పోలీసు కళాబృందంతో విద్యార్థిని విద్యార్థులు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్సై అంతిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ గారి అధ్వర్యంలో సైబర్ నేరాలపై, గంజాయి డ్రగ్స్, మత్తు మందులు, గుట్కాపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు, అలాగే వేధింపులపై 100 కుసమాచారం ఇవ్వాలని తెలిపినారు. యువత లోన్ యాప్ లకు దూరంగా ఉండాలని, సామాజిక మాధ్యమాలకు రక్షణగా బలమైన పాస్వర్డు పెట్టుకోవాలని అన్నారు. అనంతరం పోలీసు కళాబృందం వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారన్నారు. ఈ కార్యక్రమం నందు డిఏవి శ్రీ విష్ణు విద్యానికేతన్ పాఠశాల ప్రిన్సిపల్ సంగీత, జువారి సిమెంట్ మేనేజ్మెంట్ అధికారులు, అకౌంట్స్ డిపార్ట్మెంట్ రామ్మూర్తి, జువారి సిమెంట్ సెక్యూరిటీ ఇంచార్జ్ రాము, పోలీస్ హెడ్ కానిస్టేబుల్ వెంకన్న, పోలీస్ కళాబృందం ఇన్చార్జి యల్లయ్య, సభ్యులు గోపయ్య క్రిష్ణ, చారి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం

నవతెలంగాణ-కోదాడటౌన్

బీఆర్ఎస్ పార్టీని వీడిన నేతలంతా తిరిగి సొంతగూటికి రావాలని సమిష్టిగా పార్టీ బలోపేతానికి కృషి చేద్దామని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. శనివారం దుర్గాపురంలోని వారి నివాసంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ వార్డు కౌన్సిలర్ అలవాల అపర్ణ వెంకట్ కు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గెలిచిన ఓడిన నిత్యం అందుబాటులో ఉండే నాయకుడి ని పోగొట్టుకున్నందుకు ప్రజలందరూ బాధపడుతున్నారని రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు మళ్ళీ ఎప్పుడు ఎన్నికలు వస్తాయా అంటూ ఆత్రుతతో ఎదురు చూడడంతో పాటు పార్టీని వీడిన నాయకులంతా తిరిగి సొంతగూటికి చేరుకుంటున్నారని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా సర్వేల పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను ఎలా మభ్యపెడుతుందో ప్రజలందరూ గమనిస్తున్నారని అన్నారు. పార్టీని వీడిన నాయకులంతా తిరిగి వచ్చేయాలని అందరం కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు షేక్ నయీమ్, మామిడి రామారావు కందుల చంద్రశేఖర్, కార్ల సుందర్ బాబు, ఇమ్రాన్ ఖాన్, సంగిశెట్టి గోపాల్, రామకృష్ణ దొంగరి శ్రీను, అభిదర్ నాయుడు, కృష్ణ, వెంకటనారాయణ, హుస్సేన్, ఎలుగురి హరి, తిరపయ్య, మణికంఠ, భూమా నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

మానవాళి ప్రగతికి సైన్స్ దోహదం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

ఫిబ్రవరి 28 జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల బాలికోన్నత పాఠశాల హుజూర్నగర్ లో జన విజ్ఞాన వేదిక తెలంగాణ రాష్ట్రం సూర్యాపేట జిల్లా పక్షాన డార్విన్ జీవ పరిణామ సిద్ధాంత ఆవశ్యకతను జన విజ్ఞాన వేదిక జిల్లా బాధ్యులు పీవీ దుర్గాప్రసాద్ ఆయా పాఠశాలల విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా పివి దుర్గాప్రసాద్ మాట్లాడుతూ జీవం ఏ విధంగా ఆవిర్భవించింది, అది ఏ విధంగా పరిణామం చెందింది అని వివరించారు. ఆనాటికి ఈ నాటికి మానవాళి ఎదుగుదలకు సైన్సు ఏ విధంగా ఉపయోగపడిందో ఆ సైన్స్ ను ఉపయోగించుకొని మానవుడు నిత్యజీవితంలో ఎన్నో సాహసోపేతమైన కృత్యాలను చేపడుతున్నాడని వాటన్నిటికీ సైన్స్ ఆవశ్యకమని విద్యార్థులకు తెలియజేశారు. అంతేకాకుండా విద్యార్థులు మూఢనమ్మకాలను నమ్మవద్దని నిరూపితమైన సైన్స్ సత్యాలని నమ్మాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి కలకుంట్ల సైదులు. ప్రధానోపాధ్యాయులు తాతరాజు శ్రీనివాస్. జయప్రద. డి వెంకటేశ్వర్లు. శైలజ జనార్దన్ రెడ్డి ప్రసాద్ కల్పగిరి శ్రీనివాస్ జగదీశ్వర్ రెడ్డి తదితర ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

పట్టణానికి వేంచేసిన సీతారామచంద్రస్వామి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

గత ఐదు రోజులుగా ఫణిగిరి గట్టుపై కళ్యాణోత్సవాలు నిర్వహించుకున్న శ్రీసీతారామచంద్రస్వామి హుజూర్నగర్ పట్టణానికి శనివారం సాయంత్రం వేంచేశారు. రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి, గోదాదేవి, వివిధ వాహనాలపై వేంచేశారు. సీతా లక్ష్మణ సమేత రామచంద్ర స్వామి పల్లకిలో వేంచేశారు. ప్రాతః కాలంలో రామ, గోదా, రామానుజ అష్టోత్తరాలు చేసి తిరుప్పావై సేవాకాలాన్ని అనుసంధానం చేశారు. సాయంకాలం వివిధ వాహనాలపై స్వామివారిని అమ్మవారిని అధిష్టింపజేసి, మేళతాళాలతో పట్టణానికి తీసుకువచ్చారు. పల్లకిలో సీతారామచంద్రస్వామివారిని వేంచేసి భక్తులే బోయులుగా ఆలయానికి చేర్చారు. భాజా భజంత్రీలతో శోభాయాత్ర వైభవంగా సాగింది. భక్తుల జయ జయ ధ్వానాలతో పట్టణ పురవీధులు మార్మోగాయి. ఇట్టి కార్యక్రమంలో ఈ.వో గుజ్జుల కొండారెడ్డి, స్థానాచార్యులు, అర్చకులు మురళి కృష్ణమాచార్యులు, భాస్కరా చార్యులు, మోహన కృష్ణమాచార్యులు, మహిళలు, భక్తులు, దేవాలయ సిబ్బంది మొదలగు వారు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా రథోత్సవ వేడుకలు

నవతెలంగాణ-అర్వపల్లి

శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని రథోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. శుక్రవారం రాత్రి స్వామివారి ఆలయంలో నిత్యారాధనలు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఎమ్మెల్యే మందుల సామేలు స్వామివారి రథోత్సవ వేడుకలు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. రథోత్స వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఎస్సై బాలకృష్ణ ప్రత్యేక బందోబస్తును ఏర్పాటు చేశారు. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ఫోక్ సింగర్ సంధ్య ఆధ్వర్యంలో నిర్వహించిన హలో ఆటపాట కార్యక్రమంలో జానపద కళాకారుల, భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ ఇందుర్తి వెంకటరెడ్డి. సామాభిషేక్ రెడ్డి మాజీ జెడ్పిటిసి కొరపిడత ఐలయ్య, బైరబోయిన మహారాజు, సైదులు, రమేష్, దాసరి సోమయ్య, రామలింగయ్య, శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ మూర్తి ఆలయ ధర్మకర్తలు అనిల్, కృష్ణమూర్తి, ప్రవీణ్, రేఖ, వెంకన్న, వెంకటరెడ్డి, అర్చకులు రాంబాబు చార్యులు పవనాచార్యులు పాల్గొన్నారు.

ఘనంగా న్యాయమూర్తి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

స్థానిక జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్ జన్మదిన వేడుకలను కోర్టు ప్రాంగణంలో శనివారం బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయశాఖ సిబ్బంది, కోర్టు కానిస్టేబుళ్ళు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఇటువంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని కోరారు. న్యాయమూర్తి మారుతి ప్రసాద్ మాట్లాడుతూ తన జన్మదిన వేడుకలను ఇంత ఘనంగా నిర్వహించిన నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా కేకులు కట్ చేసి, స్వీట్లు పంచి శాలువాలతో న్యాయమూర్తిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏజీపి బానోతు సురేష్ కుమార్, న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, చనగాని యాదగిరి, మద్దుల నాగేశ్వరరావు, బానోతు శ్రీను, కుక్కడపు సైదులు, అడవి రాముడు, పసుపులేటి వీరు, అంజయ్య, వెంకటేశ్వర్లు, శంకర్ నాయక్, నాగరాజు నాయక్, కోర్టు సూపరింటెండెంట్ సైదానాయక్, వినయ్, రవీంద్రారెడ్డి, మాధవి, కోర్టు కానిస్టే బుళ్ళు వెంకటేశ్వర్లు, రవి, ప్రవీణ్, రాజేష్, మధు, సైదులు, నాగిరెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థుల మానసిక అభివృద్ధికి కృషి చేయాలి

నవతెలంగాణ-చిట్యాల

విద్యాసంస్థల్లో విద్యార్థులకు విద్యతోపాటు, విద్యేతర అంశాలను కూడా నేర్పించాలని నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపల్ కమిషనర్ పివీరేందర్ అభిప్రాయపడ్డారు. పట్టణంలోని ఆక్స్‌ఫర్డ్ పాఠశాలలో శనివారం జరిగిన ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమంలో పాల్గొని విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల మానసిక వికాసానికి ఉపయోగపడే అంశాలు కూడా పాఠశాలల్లో బోధించాలని సూచించారు. జీవితంలో విద్య ఎంత అవసరమో మానసిక ఉల్లాసానికి ఉపయోగపడే ఇలాంటి కార్యక్రమాలు కూడా అంతే అవసరమన్నారు.ఫుడ్ ఫెస్టివల్‌లో పాల్గొన్న వారు ఎంతో రుచికరమైన వంటలను తయారు చేసుకుని తీసుకురావడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పెద్ది నరేందర్, ఉపాధ్యాయులు నమ్ముల ఆనంద్‌కుమార్, పెద్ది పద్మ, షేక్ షమీమున్నీసా బేగం, ఎం ధనలక్ష్మి, ఎస్.జ్యోతి, పి.స్వాతి, పి.రమాదేవి, ఎన్.మాధవి, జుబేదా, కే మౌనిక, సీహెచ్. ప్రసన్న, ఎస్.స్వప్న, జె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జ్ఞానాన్వేషణకై మనస్సును కేంద్రీకరించాలి

నవతెలంగాణ-చౌటుప్పల్

జ్ఞానాన్వేషణకై విద్యార్థులు మనసును కేంద్రీకరించాలని ప్రముఖ సాహితీవేత్త బడుగు శ్రీరాములు అన్నారు.శనివారం పట్టణకేంద్రంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు పాలకుర్ల శివయ్యగౌడ్ స్మారక ఫౌండేషన్, బడుగు రామస్వామి-కమలమ్మ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో క్విజ్‌పోటీలు నిర్వహించారు.ఈ పోటీల్లోని విజేతలకు నగదుతోపాటు పుష్పగుచ్చాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజ్ఞత, వివేకం, సమకాలీన విజ్ఞానం పెరగడానికి క్విజ్‌పోటీలు దోహదపడ్తాయన్నారు. శివయ్యగౌడ్ స్మారక ఫౌండేషన్ చైర్మెన్ పాలకుర్ల మురళిగౌడ్ మాట్లాడుతూ విద్యార్థుల జీవిత లక్ష్యం అనే శిల్పానికి శిల్పులు విద్యార్థులేనన్నారు. పుస్తకపఠనంలోనే అనుక్షణం ఆనందాన్ని పొందాలని సూచించారు. ప్రధానోపాధ్యాయులు కర్నె శివకుమార్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహేందర్‌రెడ్డి, భాస్కర్ పాల్గొన్నారు.

చేవెళ్ల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ అమలు చేయాలి

- కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున

నవతెలంగాణ-మిర్యాలగూడ



దళితుల అభివృద్ధి కొరకు ప్రకటించిన చేవెళ్ల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ ను వెంటనే అమలు చేయాలనీ కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కేవీపీఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున డిమాండ్ చేశారు. శనివారం మిర్యాలగూడ సుందరయ్య భవనంలో కేవీపీఎస్ మిర్యాలగూడ నియోజకవర్గ స్థాయి సమావేశం రేమిడాల పరుశరాములు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి పాలడుగు నాగార్జున హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కొరకు ప్రకటించిన అంబేద్కర్ అభయహస్తం ద్వారా ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు 12లక్షలు ఆర్థిక సహాయం వెంటనే అందించాలని కోరారు. నేటికీ విది విధానాలు ప్రకటించకపోవడంతో అమలు చేస్తారా లేదా అనే అనుమానాలు కలుగుతున్నాయని అన్నారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అమలాయ్యే స్కీమ్‌ల ఊసే లేదన్నారు. సంవత్సర కాలంగా ఏ ఒక్కరికి ఇలాంటి పథకాలు అందలేదన్నారు. ఎస్సీ రిజర్వేషన్‌లు 18శాతం పెంచుతామని వాగ్దానం ఏమైనదని అన్నారు. ఏబీసీడీ వర్గీకరణను స్వాగతిస్తున్నామని తెలిపారు. ప్రతి నిరుపేద దళిత కుటుంబానికి ఇంటి స్థలం ఇందిరమ్మ ఇండ్లు రూ.6లక్షలతో నిర్మించి ఇవ్వాలన్నారు. విద్యాజ్యోతి పథకం ద్వారా 10 పాసతే రూ.10వేలు, ఇంటర్ పాసయితే రూ.15వేలు, డిగ్రీ పాసయితే రూ.25వేలు, పీజీ పాసయితే రూ.1లక్ష ఎంఫిల్ పీహెచ్డీ పాసయితే రూ.5లక్షల ఎప్పుడు అమలు చేస్తారని ప్రశ్నించారు. ఎస్సీ, ఎస్టీ సబప్లాన్ నిధుల సంఘటేమిటి అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం గుంజుకున్న అసైండ్ భూములు తిరిగి ఎపుడు ఇస్తారని అన్నారు. చేవెళ్ల డిక్లరేషన్‌అమలు పైన త్వరలో పెద్ద ఎత్తున పోరాటాలు చేయనున్నట్లు తెలియజేశారు. అనంతరం నూతన సంవత్సర క్యాలెండర్లు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ డబ్బికర్ మల్లేష్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా నాయకులు పాదూరి శశిధర్ రెడ్డి రాష్ట్ర కమిటీ సభ్యురాలు కోడిరెక్క రాధిక, జిల్లా ఉపాధ్యక్షులు కోడిరెక్క మల్లయ్య, జిల్లా కమిటీ సభ్యులు దేవయ్య, జనార్దన్, పాపారావు, సైదులు, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

వచ్చేది బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వమే

- భారత జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత



నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ఎమ్మెల్సీ, భారత జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు.చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం విలేజ్ ఆహారం హోటల్ వద్ద ఖమ్మం వెళ్తున్న భారత జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు శనివారం ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాధితులకు స్థానిక ఎమ్మెల్యే నష్టపరిహారం ఇప్పించడంలో విఫలమయ్యారని ఆరోపించారు.రానున్న రోజుల్లో స్థానికఎన్నికలలో మళ్లీ బీఆర్ఎస్ గెలుపొందే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు.కాంగ్రెస్ అవలంబిస్తున్న విధానాలను బీఆర్ఎస్ కార్యకర్తలు ఎక్కడికక్కడ ఎండగట్టాలని కార్యకర్తలకు సూచించారు.అనంతరం జై కేసీఆర్ అంటూ కార్యకర్తలతో నినాదాలు చేయించారు. మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి కల్వకుంట్ల కవితకు శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గిర్కంటి నిరంజన్‌గౌడ్,నారాయణపురం మాజీ జెడ్పీటీసీ బొల్ల శివశంకర్, సింగిల్‌విండో చైర్మెన్ చింతల దామోదర్‌రెడ్డి,మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి,కొయ్యలగూడెం మాజీ సర్పంచ్ మాచర్ల కృష్ణ,బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షులు ఢిల్లీ మాధవరెడ్డి,గ్రంథాలయ మాజీ అధ్యక్షులు సుర్వి యాదయ్యగౌడ్,మెట్టు మహేశ్వర్‌రెడ్డి,చిన్న బాలరాజు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం సమరశీల పోరాటాలు

నవతెలంగాణ-నకిరేకల్

విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని ఆ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకారపు నరేష్, కంభంపాటి శంకర్ పేర్కొన్నారు. శనివారం స్థానిక టీఎస్‌యూటీఎఫ్ భవనంలో ఎస్ఎఫ్ఐ నకిరేకల్ డివిజన్ మహాసభ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి రాకముందుకు ఎన్నికల మేనిఫెస్టోలో విద్యార్థులకు ఇస్తానన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజురీయాంబర్స్‌మెంట్ రాష్ట్రంలో రూ.8500 కోట్లు పెండింగ్‌లో ఉంటే పేద, మధ్యతరగతి విద్యార్థులు చదువులు ఎలా సాగుతాయో ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా మరో విద్యాసంవత్సరం ముగియడానికి వస్తున్న గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో నుండి బకాయి ఉన్న స్కాలర్‌షిప్‌లు,ఫీజురీయాంబర్స్‌మెంట్ నేటికి విడుదల చేయకపోవడం శోచనీయమన్నారు. ఈనెల 19, 20వ తేదీలలో నల్లగొండ జిల్లా మహాసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో ఆ సంఘం డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు తనుష్‌రెడ్డి, ముసుకు రవీందర్, ప్రతినిధులు జీవన్,సిద్ధు, ఆకాష్, అజయ్, రాఘవేంద్ర, గణేష్, రిత్విక్, మహేష్ పాల్గొన్నారు.

'తిరుమలనాథ స్వామి కల్యాణం ప్రజల అదృష్టం'

పెద్దవూర: పెద్దవూర మండలం, తిరుమలగిరి సాగర్ మండలాల పరిధిలోకుంకుడు చెట్టు తండా బోనూతల, (కోనేటిపురం)లో శ్రీశ్రీ పద్మావతి అమ్మవారి తిరుమల నాథ స్వామీ కల్యాణం కమిటీ వారి ఆధ్వర్యంలో చాలా అద్భుతంగా బ్రహ్మాండంగా అంగరంగ వైభవంగా కళ్యాణం జరుపుకోవడం తమ అదృష్టంగా భావిస్తున్నామని తిరుమల నాథ స్వామి ఆలయ ఛైర్మెన్, వైస్ ఛైర్మెన్ కల్లూరి వెంకటేశ్వర్ రెడ్డి, దండు బిక్షం అన్నారు. శనివారం ఆలయ ఆదాయ వ్యాయాలు ప్రజల సమక్షంలో లెక్కలు సూసి మాట్లాడారు. విరాళాల ద్వారా కమిటీకి సుమారుగా 11 లక్షల రూపాయలు, స్వామివారి కల్యాణ మహోత్సవం రోజు కట్నాలు కానుకల ద్వారా 2 లక్షల 34వేల 500 రూపాయలు స్వామివారికి భక్తులు అందించారని అన్నారు. అంతేగాక ఏడు జతలకళ్ళు, వెండి ఆభరణాలు, మూడు నామాల ఆభరణం ఒకటి, అలాగే వెండిరూపంలో ఒక పెన్ను, 10 తులాల వెండి ఆభరణాలు, సుమారుగా కేజీన్నర వెండి అభరణాలు భక్తుల రూపంలో వచ్చాయని తెలిపారు. శ్రీశ్రీ పద్మావతి సమేత తిరుమలనాథ స్వామి వారికి, పద్మావతి అమ్మ వారికి వెండి కిరీటాలు,శాశ్వతంగా ఉండేలా పుచ్చకాయల రమణారెడ్డి పద్మ దంపతులు విరాళం అందజేశారని వారికీ కృతజ్ఞతలు తెలిపారు.

విద్యుద్ఘాతంతో పాడిగేదె మృత్యువాత

నవతెలంగాణ-పెద్దవూర

విద్యుద్ఘాతంతో పాడిగేదె మృతి చెందిన ఘటన పెద్దవూర మండలంలో జరిగింది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని లింగంపల్లి గ్రామానికి చెందిన నడ్డి గోవిందు అను రైతు తనఇంట్లో పశువుల పాకలో పాడి గేదెను కట్టేసాడు.తెల్ల వారు జామున తెంచుకొని వెళ్లి ఇంటిముందు ఉన్న ట్రాన్స్ ఫార్మర్‌కు ఉన్న ఎర్తు వైరకు తగలడంతో విద్యుత్ సరఫరా కావడంతో గేదే అక్కడి కక్కడే మృతి చెందినదని బాధితులు తెలిపారు. ఇంటి ముందు ప్రమాద కరంగా వున్న ట్రాన్స్ ఫార్మర్ కు ప్రమదాలు జరుగకుండా ట్రాన్స్‌కో అధికారులు చుట్టు కంచె ఏర్పాటు చేయాలని కోరారు. మృతి చెందింన గేదె విలువ సుమారు 60,000 విలువ ఉంటుందని బాధితుడు తెలిపారు. తమని ప్రభుత్వం ఆదుకోవాలని కుటుంబ సభ్యులు వేడుకొంటున్నారు.

వ్యక్తిగత పంచాయితీలను రాజకీయాలకు వాడుకోవొద్దు

నవతెలంగాణ-చండూర్

వ్యక్తిగత పంచాయితీలను రాజకీయాలకు వాడుకోవాలని చూడడం దురదృ ష్టకరమని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొరిమి ఓంకారం అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మున్సిపల్ పట్టణానికి చెందిన ఒక సాధారణ ఆటోమొబైల్ వ్యాపారం చేసే వ్యక్తి మహేష్ పై దౌర్జన్యంగా, దుర్భాషలాడి, విచక్షణారహితంగా కొట్టిచం పుతామని బెదరించి, భయభ్రాంతులకు గురిచేసిన బీఆర్ఎస్ నాయకుడు అన్నెపర్తి శేఖర్ పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తులో భాగంగా అరెస్టు చేస్తే, మాజీ శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి పోలీసులను అభినందించకుండా, దీనిని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి ఆపాదిస్తూ రాజకీయాలకు వాడుకోవాలని చూడడం దురదృష్టకరమన్నారు. బీఆర్ఎస్ నాయకులు అమాయక ప్రజలపై దౌర్జన్యాలు చేస్తే పోలీసులు చూస్తూ వూరుకోవాలా అని ప్రశ్నించారు. అధికారం లేక పోయేసరికి మతిభ్రమించి మీరు ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే కాంగ్రెస్ నాయకులు, కోమటిరెడ్డి అభిమానులు చూస్తూ వూరుకోబోరని హెచ్చరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ మాజీ మండలఅధ్యక్షుడు శుజావుద్దిన్, మాజీ సర్పంచ్ భూతరాజ్ ఆంజనేయులు, కాంగ్రెస్ నాయకులు కడారి లక్ష్మణ్ పాల్గొన్నారు.

ముత్యాలమ్మ జాతర మహోత్సవాలు

నవతెలంగాణ-తిరుమలగిరిసాగర్

మండలంలోని నాయకునితండాలో రెండు సంవత్సరాలకు ఒకసారి జరుపుకునే ముత్యాలమ్మ జాతర ఉత్సవాలు ఈ నెల 16 నుండి 19 వరకు జరుగనున్నాయి.16 న అభిషేకం, భోనాలు, 17 న అమ్మవారిని గ్రామ వీధుల్లో ఊరేగింపు, 18న భోనాలు సమర్పణ, నైవేధ్యం, 19న తెలుగు రాష్ట్రల స్థాయి ఎడ్ల పందెములు కమిటీ సభ్యులు నిర్వహించనున్నారు. ఎడ్ల పందాలలో మొదటి బహుమతి 40,116దాత నాయకునితండ గ్రామ ఉద్యోగస్తులు, రెండవ బహుమతి 30,116 లు దాత మేరావత్ బిచ్చాలు నాయక్, మేరావత్ మోతిలాల్ నాయక్, మూడవ బహుమతి 20,116 దాత యువజన కాంగ్రెస్ నాయకులు మేరావత్ ముని నాయక్, డ్రస్, మైక్ లైటింగ్, వాటర్ ప్యాకెట్ దాత మేరావత్ దత్త కుమార్ జ్ఞాపకార్థం నాయకునితండ ఉద్యోగుల సంఘం, ఇంకా ఆలయ పున నిర్మాణ అభివృద్ధికై సహకరించు దాతలు దేవాలయ కమిటీని సంప్రదించగలరనీ కమిటీ సభ్యులు కోరారు. ఈ ఉత్సవాలకు ముఖ్య అథిదులుగా ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి,ఉమ్మడి జిల్లా ఎంఎల్సి ఎంసి కోటి రెడ్డి, మాజీ జెడ్పి వైస్ ఛైర్మెన్ కర్నాటి లింగారెడ్డి, మాజీ ఎమ్మెల్యే నోముల భగత్, బుసిరెడ్డి పౌండేషన్ ఛైర్మెన్ బుసిరెడ్డి పాండు రంగారెడ్డిలు హాజరవుతున్నారని తెలిపారు.

దళిత యువకునిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

చిట్యాల: తమిళనాడు రాష్ట్రం శివగంగా జిల్లాలో దళిత యువకుడు అయ్యస్వామి బుల్లెట్ బైకును కొనుగోలు చేసి నడుపుతుంటే జీర్ణించుకోలేని అగ్రవర్ణ ఆధిపత్య యువకులు పాశవికంగా ఆ యువకుని రెండు చేతులను నరకడాన్ని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నల్లగొండ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని ఆ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కత్తుల లింగస్వామి శనివారం అన్నారు.భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటినా దళితులను ఇంకా మనుషులుగా చూడడం లేదని ఈ వివక్షతలను రూపుమాలపాల్సిన పాలకులే పెంచి పోషిస్తున్నారనీ ఆయన అన్నారు. యువకులను ఫాస్ట్రాక్ కోర్ట్ ఏర్పాటు చేసి 45 రోజుల్లో కఠినమైన శిక్షలు విధించాలని డిమాండ్ చేశారు.

దళితులపై దాడి అమానుషం

మిర్యాలగూడ రూరల్: దళితులపై జరిగిన దాడి అమానుషమని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వలపట్ల వెంకన్న ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోది స్వరాష్ట్రం గుజరాత్లో రామ మందిరంలోకి వెళ్లిన దళితులపై అగ్రవర్ణాల వారు దాడి చేయడానికి శనివారం ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాస్త్ర. సాంకేతిక రంగంలో దేశం ఎంతో అభివృద్ధి చెందుతున్న ఈ తరుణంలో దళితులపై దాడులు జరగడం సిగ్గుచేటు అన్నారు. దాడుల నివారణకు ఎన్ని చట్టాలు ఉన్నా అవి కాగితాలకే పరిమితం అవుతున్నాయని ఆరోపించారు. తమిళనాడు తమిళనాడులో కూడా ఇలాంటి ఘటన కూడా జరిగిందని అన్నారు. దళిత కుటుంబానికి చెందిన ఓ వ్యక్తి బుల్లెట్టు డ్రైవింగ్ చేశారని ఆక్రోషంతో ఒక వర్గాన్ని చెందినవారు ఆ దళిత వ్యక్తి రెండు చేతులు నరికి వేశారని ఇది సభ్య సమాజం సిగ్గుపటే విషయమన్నారు.ఇలాంటి ఘటనలను ప్రతి ఒక్కరూ ముక్తకంఠంతో ఖండించాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా పాలక ప్రభుత్వాలు పటిష్టమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. దాడికి పాల్పడిన వారికి కఠిన శిక్షలు అమలు చేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దళితులకు అండగా ఉండాలని ఈ సందర్భంగా కోరారు ఆయన వెంట వేములపల్లి మండల కన్వీనర్ పాల్వాయి సుందర్, కొండేటి అశోక్ ఉన్నారు.

శ్రీ లింగమంతుల స్వామి జాతర చరిత్ర

- ఐదు రోజుల పాటు ఘనంగా జరగనున్న పెద్దగట్టు జాతర

నవతెలంగాణ-సూర్యాపేట



క్రీస్తుపూర్వం 500 ఏళ్ల క్రితం చౌళ్యా, చాళుక్యులు, యాదవ రాజులు ,కాకతీయులు ఉండ్రుగొండ రాజధానిగా చేసుకొని పాలించేవారు. ఆ కాలంలో సూర్యాపేట కు సమీపంలో ఉన్న ఉండ్రుగొండ గుట్ట మీద పెద్దగుట్ట లో శివాలయం, లక్ష్మీ నరసింహ స్వామి, లింగమంతుల స్వామి, చౌడమ్మతల్లి, ఆంజనేయ స్వామి మొదలైన దేవాలయాలను కట్టించారని పెద్దలు చెబుతూ ఉంటారు. అదేవిధంగా ప్రతి సంవత్సరం మాఘ మాసంలో లింగమంతుల, చౌడమ్మతల్లి జాతరను అంగరంగ వైభవంగా నిర్వహించేవారు. జాతర సమయంలో నిండు గర్భిణీ లింగ స్వామి మొక్కు చెల్లించి బోనం కుండ పూజా సామాగ్రితో మంద గంపను ఎత్తుకొని పెద్దగట్టు ఎక్కుతుండగా కాలుజారి కింద పడి మృతి చెందినట్లు చరిత్ర చెబుతుంది. దీనికి చలించిన లింగమంతుల స్వామి భక్తుల సౌకర్యార్థం గొల్ల గుట్టపై వెలిశారని నానుడి. కాలక్రమేణా కాకతీయుల రాజ్యం పతనం కావడంతో ఆ తర్వాత వచ్చిన నవాబులు ఉండ్రుగొండ ను పాలించారు. అదే సమయంలో కొంతమంది దుండగులు లింగమంతుల స్వామి, చౌడమ్మతల్లి విగ్రహాలను అపహరించి బావిలో పడేసినట్లు ప్రచారం నెలకొంది. కొంతకాలం తర్వాత కేసారం గ్రామానికి చెందిన యాదవులు ,రెడ్డి వారు గొర్రె, ఆవులను మేపుతూ పెద్దగట్టు వద్దకు వెళ్లారు .కరువు కాటకాలతో ఉన్న ఈ ప్రాంతంలో నీరు లేక వారి ఇబ్బందులు పడుతుండగా గొర్రెల కాపరులకు చద్దిమూట తెచ్చిన భార్యకు లింగమంతుల స్వామి నిండుకొని జీవాలు, గొర్రెల కాపరుల దాహం తీరాలంటే చూపించిన చోట బావి తవ్వాలని చెప్పడం, ఆమె మాట ప్రకారం బావి తవ్వుతుండగా లింగమంతుల స్వామి, చౌడమ్మతల్లి ,శివ లింగాలు దొరకడం, విగ్రహాలు బయట పడే సమయంలో సిగం వచ్చి పూజలు చేయాలని చెప్పడంతో లింగమంతుల, చౌడమ్మతల్లి విగ్రహాలను ప్రతిష్టించి పూజలు చేస్తున్నట్లుగా కథలుగా చెప్పుకుంటున్నారు.

మరొక కోణంలో..

ఈ ప్రాంత వాసులు చివ్వేంల మండలం లోని దురాజ్పల్లి లో గల పెద్దగట్టు జాతర గురించి రకరకాలుగా చెప్పుకునే చరిత్ర ఇలా ఉంది. నాలుగు దశాబ్దాల క్రితం దురాజ్పల్లి ప్రాంతం దట్టమైన అభయారణ్యంలో ఉండేది. వల్లభాపురం, కాశింపేట, ఉండ్రుగొండ, దురాజ్పల్లి ప్రాంతాలలో యాదవులు తమ గొర్రెల మందలను తెచ్చి ఈ ప్రాంతాలలో వారు మేపే వారు. ఈ ప్రాంతాలలో క్రూర మృగాలు కూడా అధిక సంఖ్యలో ఉండేవి.. మేత కోసం వచ్చిన గొర్రెలు, మేకలను వందల సంఖ్యలో చంపి తినేవి.దీంతో యాదవులు దిక్కుతోచని స్థితిలో శివుడికి మొరపెట్టుకుంటారు. దీంతో శివుడు లింగమంతుల స్వామి గుర్రంపై త్రిశూల ధారియై ఈ ప్రాంతంలో సంచరిస్తూ క్రూరమృగాలను వదించసాగాడు. క్రూరమృగాలను వధించిన రాక్షస అనుగ్రహంతో అవి వాటి రక్తపు చుక్కలు భూమిపై పడుతుండడంతో మళ్లీ బ్రతుకు తుండడంతో లింగమంతుల స్వామి సోదరి చౌడమ్మ ఆ స్థలంలో రాక్షస మాయ కలిగిన మృగాల రక్తపు చుక్కలు కింద పడకుండా నాలుకను చాపింది. దీంతో క్రూర మృగాల రక్తం నేలపై పడకుండా ఆమె నాకడం తో మృగాలన్నీ మృతి చెందాయి. అప్పటినుండి యాదవులు కృతజ్ఞతగా శివుడికి పిల్ల తల్లి గొర్రెను బలివ చూపారు. దానికి శివుడు తాను శాఖాహారినని తన సోదరి చౌడమ్మ కు బలివ్వ మనడంతో వారు మొక్కులు చెల్లించుకున్నారు. అప్పుడు యాదవులు శివుడిని తమతో ఉండాలని వేడుకోవడంతో ఇక్కడ వెలిశాడని ప్రతీతి.

ఇంకొక కథనం..

పూర్వం పెద్దగట్టు సమీపంలో సూర్యాపేట మండలం లోని కేసారం గ్రామానికి చెందిన గొర్ల లింగారెడ్డి మరికొందరు గొర్రెల కాపర్లు గా అక్కడికి చేరుకున్నారు. గొర్రెలు మేస్తుండగా గొర్ల లింగారెడ్డి చెట్టు కింద నిద్రకు ఉపక్రమించాడు. నిద్రలో లింగా రెడ్డి కి శివుడు ప్రత్యక్షమై తాను మర్రిచెట్టు సమీపంలో గల బావి లో పూడుకొని పోయానని తనను వెలికితీయాలని, తీసి ప్రతిష్ఠ చేయాలని చెప్పి మాయమయ్యాడని పెద్దలు చెబుతూ ఉండేవారు. దీంతో అతను ఇరుగు పొరుగు వారికి విషయం చెప్పి మరుసటి రోజు బాగా బావిలో వెతకగా గుర్రంపై భారీగా త్రిశూల దారిగా ఉన్నా శివుడి విగ్రహం బయటపడింది. దీంతో ఆ విగ్రహాన్ని వెలికి తీసి పెద్ద గట్టుపై ప్రతిష్టించి జాతర జరుపుతున్నారు. ఇప్పటికే కేసారం గొర్ల వంశీయులు దేవుడికి గొర్రెలను బలి ఇవ్వడం దేవర పెట్టకు పూజలు చేయడం ఆనవాయితీగా వస్తుంది. ఈ రకంగా పెద్దగట్టు జాతర చరిత్ర కథలుకథలుగా చెప్పుకుంటున్నప్పటికీ ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి వచ్చే పెద్దగట్టు జాతరను ఐదు రోజుల పాటు యాదవ కులస్తులు ఘనంగా జరుపుకుంటారు.ఇందుకు గాను ఐదు రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి మొక్కులు చెల్లించుకుంటారు.

గిరిజన జాతిని చైతన్యం చేసిన మహనీయుడు సేవాలాల్



- బంజారా ట్రస్ట్ అధ్యక్షులు లూనావత్ పాండు నాయక్

నవతెలంగాణ-సూర్యాపేట

గిరిజన జాతిని చైతన్యం చేసిన మహనీయుడు సంత్ సేవాలాల్ మహారాజ్ అని బంజారా ట్రస్ట్ అధ్యక్షులు లూనావత్ పాండు నాయక్ అన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి సందర్భంగా శనివారం స్థానిక బంజారా భవన్లో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సమాజంలో అణిచివేయబడుతున్న గిరిజన జాతిని చైతన్యం చేసి ఉన్నతంగా నిలబెట్టేందుకు సేవాలాల్ మహారాజ్ కృషి చేశారన్నారు. గిరిజనులంతా ఐక్యంగా ఉండే సంత్ సేవాలాల్ సూచించిన మార్గంలో పయనిస్తూ ఆయన ఆశయాలను సాధించాలన్నారు. సంతు సేవాలాల్ జయంతి మహెూత్సవంలో భాగంగా నేడు బోగ్ బండర్ నిర్వహించామని పేర్కొన్నారు. రేపు మే రామా యాడి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘాల నాయకులు ధరావత్ బాబు నాయక్, బాలాజీ నాయక్, ధరావత్ వెంకన్న,వాంకుడోత్ వెంకన్న, పూల్ సింగ్,హరి నాయక్, గిరిజన ఉపాధ్యాయ సంఘం నాయకులు మోతిలాల్, బగ్గులాల్ తదితరులు పాల్గొన్నారు.

బంజారాల ఆరాధ్య దైవం శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ బంజారాల సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ కోసం కృషి చేశారని ఆర్డీఓ వేణుమాధవ్ అన్నారు. 286 వ జయంతి సందర్భంగా శనివారం స్థానిక జివివి ఫంక్షన్ హాల్‌లో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో మాజి ఎంపీపీ ధరావత్ వీరన్న నాయక్ కన్వీనర్‌గా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సంత్ సేవాలాల్ జయంతి ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడమే కాకుండా బంజారా ఉద్యోగులకు సెలవుదినంగా ప్రకటించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు బంజారా నాయకులు మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ ఒకే జాతి, ఒకే బాట, ఒకే మాట అనే సిద్ధాంతం భోధించారని పేర్కొన్నారు. బంజారాలు తమ భాషకు, సంస్కృతి, సంప్రదాయాలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. పెళ్లికాని అమ్మాయిల చేత తీజ్ పండుగ జరిపిస్తారని, వారికి త్వరగా వివాహం జరగాలని కుటుంబ సభ్యులు పూజలు చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌వొలు శ్యామ్ సుందర్ రెడ్డి, లాలు, హరిశ్చంద్ర ప్రసాద్, కృష్ణయ్య, చిలుకూరు ఎంపిడివొ హరిసింగ్ నాయక్, కో కో కన్వీనర్ జాటోతు రాజేష్ నాయక్, ధారాసింగ్ నాయక్, మంగ్తా నాయక్, అజయ్ నాయక్, ఛత్రు నాయక్, వెంకటేష్, నాగు నాయక్, సైదా నాయక్, విమలా భాయి, స్వప్న, లింగా నాయక్, గోపి, పాండు, బాలు నాయక్, వాంకుడోతు వెంకన్న పాల్గొన్నారు.

కోదాడటౌన్ : సంత్ సేవాలాల్ మహారాజ్ స్ఫూర్తితో నేటి యువత ముందుకు వెళ్లాలని పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, కోదాడ ఆర్డిఓ సూర్యనారాయణ లు పేర్కొన్నారు. శనివారం కోదాడ పట్టణంలోని హుజూర్నగర్ రోడ్డులో సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవ కమిటీ నియోజకవర్గ కన్వీనర్ బానోత్ బాబు నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంత్ సేవాలాల్ 286వ జయంతి ఉత్సవాలలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. గిరిజన జాతి అభివృద్ధి కొరకు తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప వ్యక్తి అని ఆయన జీవిత చరిత్రను భావి తరాలకు తెలియచెప్పాల్సిన అవసరం మనందరిపై ఉందన్నారు. మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి దృష్టికి తీసుకువెళ్లి సేవాలాల్ మహారాజ్ భవన నిర్మాణానికి కృషి చేస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరు ఆయనను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. ఈ సందర్భంగా పాఠశాల,కళాశాల విద్యార్థులు బంజారా పాటలకు సాంప్రదాయ దుస్తులు ధరించి ఆట, పాటలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ, సుధీర్, డాక్టర్ దశరధ నాయక్, ఎమ్మార్వోలు హిమబిందు, సరిత, వాజీద్, ఎండిఓ రామచంద్రరావు, కమిటీ అధ్యక్షులు బానోతు బాబు నాయక్, ఉపాధ్యక్షులు భూక్య రవి నాయక్, మాలోత్ సైదా నాయక్, బర్మావత్ రాజు నాయక్, బానోతు నందాలల్ నాయక్, హాజీ నాయక్, హనుమాన్ నాయక్, రాము నాయక్,భవ సింగ్, రఘు తదితరులు పాల్గొన్నారు.